


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం 01 మే 2025

పేజీలు 12


కరువు జిల్లాను కన్నతల్లిలా ఆదుకున్న సంస్థ

55 సంవత్సరాలుగా వివాదాలకు దూరంగా.. రాజకీయాలకు అతీతంగా సేవలు...

బడుగు, బలహీన, దళిత, గిరిజన, దివ్యాంగులను అక్కున చేర్చుకున్న ఫాదర్...

నిస్తేజమైన అనేక రంగాలకు ఊపిర్లూదిన సంజీవిని..

# అనంత గుండెచప్పుడు ఆర్డీటీ..



- ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ లైసెన్స్ నిలిపివేతతో సంశయంలో సేవలు
- ఉపాధి విషయంలో వందలాదిమంది పై ప్రత్యక్షంగా.. వేలాది మందిపై పరోక్షంగా.. లక్షలాదిమంది లబ్ధిదారులకు ఆర్థిక భారం..
- సేవ్ ఆర్డిటి పేరిట ఏకమవుతున్న రాజకీయ పార్టీలు.. ప్రజా సంఘాలు..
- సీఎం చంద్రబాబు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. చొరవ తీసుకోవాలని అనంతవాసుల విజ్ఞాపన..




అనంతపురం జిల్లాలో నిస్తేజమైన రంగాలను గుర్తించి ఫాదర్ ఫెర్రర్ ఎంతో ముందు చూపుతో ఊపిరిలు ఊదడంతో అప్పటివరకు అంపశయ్యపై ఉన్న ఆయా రంగాలు అభివృద్ధి పథాన పయనించడం ప్రారంభించాయి. ప్రాధాన్యత క్రమంలో సేవలను విస్తరింప చేస్తూ వచ్చారు. అంతే అప్పటినుండి ప్రభుత్వానికి తోడుగా ఆర్డిటి అందిస్తున్న సాయం కరవు ప్రాంత ప్రజలకు వరప్రదాయనిగా మారింది.

04

దాదాపు 55 సంవత్సరాలు అంటే 1969 వరకు ఆర్ డి టీ అంటే ఎవరికీ తెలియదు. అయితే అప్పటికే.. కరవు కాటకాలు.. అడుగంటిన భూగర్భ జలాలు.. బక్క చిక్కిన మూగ జీవాలు.. దిగజారిన ఆర్థిక ప్రమాణాలు.. వరుసగా చోటు చేసుకుంటున్న అన్నదాతల బలవన్మరాలు.. ఇది అప్పటి అనంతపురం జిల్లా పరిస్థితి. అత్యంత కరవు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాను ఆదుకోవాలన్న సంకల్పంతో ఎక్కడో స్పెయిన్ దేశం నుంచి వచ్చిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆర్‌డిటి సంస్థను స్థాపించారు.

అనంతపురం విద్య
మేజర్ న్యూస్






## పేదింటి 'సరస్వతీ' పుత్రిక..
# 'మంగళకర' మార్కుల పతాక!

- పీహెచ్ నాగలక్ష్మికి రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానం



- టెన్త్, ఇంటర్లో వంద శాతం ఫలితాలు
- అత్యుత్తమ శిక్షణతోనే అగ్రస్థానం : చైర్మన్ సురేష్ కుమార్..

08




ఛ "మ్" కోచింగ్‌లో..
## ప్రభుత్వ బడిపంతుల్లా
# సర్కస్!!

- కళ్ళు మూసుకున్న కూటమి ప్రభుత్వం
- యూట్యూబ్ ఛానల్స్ లో ఆన్లైన్ తరగతులతో బరితెగింపు
- పాకల్లో తరగతులు మాస్టర్లకు మందు పార్టీలు
- ఆ పసందైన విందుకోసం ఆ ఐపిఎస్ అధికారులే ప్రదక్షిణలా? టచ్ చేస్తే ఆ శ్యామ్ అంతటా మోసపూరితలే..

04



05

## సింహాచలం దుర్ఘటన
# చాలా దురదృష్టకరం

తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసిన అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

రాష్ట్రంలో సింహాచలం ఘటన చాలా దురదృష్టకరమని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

నిట్టూరు గ్రామస్తులు కలిసికట్టుగా,
# స్వేచ్ఛగా జీవించాలి

**పౌర హక్కుల దినోత్సవంలో జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్**

**యల్లనూరు, మేజర్ న్యూస్ :** నిట్టూరు గ్రామస్తులు కలిసికట్టుగా, స్వేచ్ఛగా, శాంతియుతంగా జీవించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, తదితరులు పర్యటించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల జిల్లాలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని అక్కడ పౌరహక్కుల దినోత్సవం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్‌తో పాటు ఆయా శాఖల అధికా రులు, పోలీసు వారు పాల్గొంటారన్నారు. గ్రామంలో పరిస్థితులు ఎలా ఉన్నాయి అనేది నేరుగా మాట్లాడు కోవాల్సిన



అంశమని, రాజ్యాంగం చెప్పినటువంటిది గ్రామగ్రామాన, వార్డుల్లో అదే జరుగుతోందా, అలా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో ప్రివెన్షన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పోలీస్ స్టేషన్ వారిగా వివరాలు సేకరించాలని సోషల్ వెల్ఫేర్ డిడి ని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ వారిగా, మండల వారీగా కేసుల వివరాలు సేకరించి ఏ మండలంలో ఎక్కువ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయో ఆ మండలానికి తాను,

02

## ఆర్డిటి సంస్థను కొనసాగించేలా సహకరించండి

### ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో అనేక రకాలుగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రస్తుతం సేవలు ఆగిపోయే పరిస్థితి ఉందని స్థానిక మహిళలు, నాయకులు ఆయా నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందజేయగా అనంతపురం జిల్లాకు చెందిన సహచర ఎమ్మెల్యేలతో కలిసి రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు రాప్తాడు ఎమ్మెల్యే సునీత అనంతపురం ఎమ్మెల్యే వెంకటప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు కి వినతి పత్రం అందజేశారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. ఆర్డీటీ సేవలు జిల్లాలో కొనసాగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు ఒక ప్రకటనలో తెదేపా వర్గాలు తెలియజేశారు.

## సివిల్స్ డే సందర్భంగా ప్రజలకు అవగాహన సదస్సు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం నందు సివిల్ రైట్స్ డే కార్యక్రమం బుధవారం అధికారులు ఎస్సీ కాలనీలో నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వం నుండి పొందవలసిన హక్కుల గురించి శాఖల వారిగా అవగాహన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్ ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఏవో చిక్కన్న గ్రామ రెవిన్యూ అధికారులు పవన్ కుమార్, రుద్ర, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన మహిళకు ప్రమాద బీమా



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలో నక్కలపల్లి గ్రామానికి చెందిన చాకలి అరుణ (37) ప్రమాదవశాత్తూ నూర్పిడి యంత్రంలో పడి చికిత్స పొందుతూ ఫిబ్రవరి 4వ తేదీ మృతి చెందింది. మృతి చెంది మహిళ టిడిపి సభ్యత్వం నమోదు చేసుకొని ఉండడంతో వారి కుటుంబ సభ్యులకు టిడిపి సభ్యత్వ ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు బీమా డబ్బులు కుటుంబ సభ్యులఅకౌంట్ నందు జమ చేయడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాద బీమా అందించిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మహిళ టిడిపి సభ్యత్వం చేసుకొని ఉండడం వలన ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఐదు లక్షలు సభ్యత్వ ప్రమాద బీమా రావడం జరిగిందని, ప్రమాద బీమా అందించిన కూటమి ప్రభుత్వానికి నక్కలపల్లి టిడిపి నాయకులు ప్రతాప్ రెడ్డి, తిమ్మప్ప, రామ్మోహన్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి తదితరులు టిడిపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీ బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : శ్రీ బసవేశ్వర జయంతి సందర్భంగా కనేకల్ మండల కేంద్రం మండల కేంద్రంలో గల శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం శ్రీ బసవేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు విశ్వనాథ శాస్త్రి ఈ సందర్భంగా ఉదయం వేదావతి హగరి నుండి గంగను తెచ్చి స్వామివార్లకు అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వీరభద్ర స్వామి రూపంలో ఉన్న శ్రీ బసవేశ్వర ప్రవచనాలు ప్రజలకు తెలిపారు. పట్టణం ప్రధాన విధులదలకుండా కలిశాలతో ఊరేగించారు ఈ పూజ కార్యక్రమంలో వీరశైవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ ఎస్టీ చట్టాలను

# దుర్వినియోగం చేయవద్దు..

### తహసీల్దార్ షర్మిల

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఎస్సీ ఎస్టీల అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయించాలని అనవసరంగా ఎస్సీ ఎస్టీ చట్టాలను దుర్వినియోగ పరచవద్దని తహసీల్దార్ షర్మిల, ఎస్సై శివ, ఎంపిడిఓ లక్ష్మీనారాయణ సూచించారు. మండల పరిధిలోని బెలుగుప్ప ఆవులన్న గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రజలకు ప్రాథమిక హక్కుల పై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా బెలుగుప్ప తహసీల్దార్ షర్మిల, ఎస్ఐ శివ ఎంపిడిఓ లక్ష్మీనారాయణ పాల్గొని అనంతరం మాట్లాడుతూ గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలు అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయిస్తే న్యాయం చేస్తారన్నారు, ఇప్పటికీ గ్రామాలలో పెత్తందారులు వెట్టి చాకిరి చేయించడం దౌర్జన్యాలు చేస్తుంటే బాల కార్మికులను వేధిస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలని అటువంటి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. కొందరు ఎస్సీలు ఎస్టీలను అడ్డం పెట్టుకొని ఎస్సీ ఎస్టీ యాక్ట్ ను దుర్వినియోగం చేస్తుంటారని అలాంటి వారి మోసాలకు గురవద్దంటూ సూచించారు. గ్రామాలలోని ప్రజలందరూ ఒకటేనాన్ని అందరూ కలిసి మెలిసి సామరస్యంగా జీవించాలని ఘర్షణలకు కక్షలకు తావివ్వ వద్దన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు అనంతరం అంబేద్కర్ ఆశయాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వెన్నల పంచాయతీ పెద్దలు ఎర్రిస్వామి, వెంకటస్వామి, మరియు స్టోర్ డీలర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### నిట్టూరు గ్రామస్తులు కలిసికట్టుగా,

# స్వేచ్ఛగా జీవించాలి

» మొదటి పేజీ తరువాయి

జిల్లా ఎస్పీ వెల్లడం జరుగుతుం దన్నారు. సమస్యాత్మక గ్రామానికి వెళ్లి ఎందువల్ల అక్కడ గొడవలు జరుగుతున్నాయనేది మాట్లాడుకుం దామని, గ్రామంలో రచ్చబండపై తాము కూర్చుం టామని, అధికారికంగా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే తాము చేస్తామని, లేదా పెద్దవాళ్లు మాట్లాడు కోగలిగి సమస్యలు పరిష్కరించుకుంటారా అంటే అది చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకుందన్నారు. ప్రతి గ్రామం లోనూ స్మశాన వాటిక ఉండాలన్నారు. గ్రామంలో వివిధ కులాల నమ్మకాలను గౌరవిస్తూ స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించడం చేయాలని ఆర్డీఓకు సూచించారు. చనిపోయిన వారికి స్మశాన వాటిక లేకపోవడం బాధాకరమని, అలాంటిది జిల్లాలో ఎక్కడ ఉండకూడదని, ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇందుకోసం పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. గ్రామంలో ఎస్సీలు, ఎస్టీ తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. గ్రామస్తులు భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను తహసీల్దార్ కు అందించాలని, తహసీల్దార్ తనకు అందిస్తారని, ప్రతి ఒక్క అర్జీని చదివి వాటి పరిష్కారంపై అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని, అర్జీలు మళ్ళీ ఈ ఆఫీసులో నమో దై సంబంధిత అధికారికి వెళ్తాయని, వాటిని తప్పని సరిగా పరిష్కారం చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు భూమి సమస్యలు పరిష్కారం చేద్దామను కుంటే ఖచ్చితంగా పరిష్కారం చేయగలుగు తారని, భూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు ఇస్తున్నామని, రెవెన్యూ అధికారులు ఆ దిశలోనే పనిచేస్తున్నారన్నారు. వెనుకబడిన కులానికి సంబం ధించిన వారు చదవడానికి ఆర్థిక స్తోమత లేకపోతే వారికి అనంత ఆణిముత్యాలు కార్యక్రమం కింద ఆర్థిక సహాయం అందిస్తామని, నైపుణ్యం ఉన్నవారు ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సెల్ కు ప్రత్యేక డిఎస్పిని నియమించాలని కోరారు. ఆర్డీఓ కేశవనాయుడు మాట్లాడుతూ గ్రామంలో కొన్ని భూ సమస్యలు ఉన్నాయని, వాటిని చట్ట ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామ న్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ తదితరులు గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని పుష్పలత, బాలరాజుల ఇంటికి వెళ్లి గ్రామంలో ఎన్ని ఏళ్ల నుంచి ఉంటున్నారు, అందరు కలిసిమెలిసి ఉంటున్నారా, సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బాగా చదివించాలని సూచించారు. ఆ తర్వాత గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ శారద, ఎంపిటిసి శ్రీదేవి, ఎంపీపీ పూజారి గంగాదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిటిడబ్ల్యూవో రామాంజనేయులు, డివిఎంసి మెంబర్లు ఇమామ్, ఎల్లన్న, తహసీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీవో వాసుదేవ రెడ్డి, వీఆర్వో వినోద్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఈ క్రాప్ లో నమోదుకాని పంట ఉత్పత్తులు కొనుగోలు చేయించండి

### ముఖ్యమంత్రికి ప్రభుత్వ విప్ కాలవ విజ్ఞప్తి



రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రస్తుత రబీలో ఈ క్రాప్ కింద నమోదు కాని పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించటానికి అనుమతులు ఇప్పించాలని బుధవారం ముఖ్యమంత్రికి సమర్పించిన వినతిపత్రంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆయన్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ఖరీఫ్ సీజన్ లో సాగుచేసిన పొలాల్లో ఈ క్రాప్ బుకింగ్ చేసినందున రబీలో సాగైనా పంటకు ఈ క్రాప్ బుకింగ్ కాలేదని వివరించారు. కనేకల్లు మండల పరిధిలోని చిక్కణ్ణేశ్వర స్వామి వడియార్ చెరువు కింద రబీ సీజన్లో సుమారు 524 మంది రైతులు 1486 ఎకరాల్లో వరి పంటలు సాగు చేసినట్లు తెలిపారు. ఐతే సాగైన పొలాలకు ఈ క్రాప్ కానందున ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంట ఉత్పత్తుల కొనుగోలు చేయటం లేదని తెలిపారు.

బహిరంగ మార్కెట్లో క్వింటాల్ వరి రూ.1850 పలుకుతుండగా... ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కనీస మద్దతు ధర రూ.2200కు సేకరిస్తున్నారని వివరించారు. రైతులు క్వింటాపై దాదాపు రూ.350 నష్టపోవాల్సి వస్తోందని, కావున వెంటనే ఈ ప్రాంతంలో ఈ క్రాప్ చేయని పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సేకరించేలా అనుమతులు ఇప్పించాలని ముఖ్యమంత్రి కి విన్నవించినట్లు ఎమ్మెల్యే కాలవ తెలిపారు.

## నేటి నుంచి ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు

### ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శిక్షణ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక ఎస్కే ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వేదికగా ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ క్రీడాకారులు జయకృష్ణ, సురేష్, దేవి ప్రసాద్, ఉమర్ తెలిపారు. ఉచిత వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణ సంబంధించి వివరాలను సీనియర్ క్రీడాకారులు బుధవారం వెల్లడించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో విద్యార్థులకు బాస్కెట్బాల్, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు గుర్తు చేశారు. ఈ నెల అనగా నేటి నుంచి 30 రోజులపాటు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 8 వరకు సాయంత్రం 4.30 నుంచి 6.30 గంటల వరకు క్రీడల్లో మెలకువలు నేర్పుతారని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ క్రీడాకారులు పిలుపునిచ్చారు.

## వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా పౌరసంచాలకుల వారి ఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం వారి ఆధ్వర్యంలో శాఖా గ్రంథాలయం గుంతకల్ నందు కూడా గ్రంథాలయ అధికారి పి కమ్మన్న ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన ఉచిత శిక్షణా శిబిరాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ సబ్జెక్టులలో నిష్ణాతులైన వారిని పిలిపించి విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసము, తెలుగు పుస్తకాలు చదివించుట, మరియు కథలు చెప్పించుట, రాయించుట అలాగే ఆంగ్ల భాష పరిజ్ఞానం పెంపొందించుట కొరకు స్పోకెన్ ఇంగ్లీష్ కూడా చెప్పించడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ సిబ్బంది ఎం హేమలత, లైబ్రేరియన్ ఔట్సోర్సింగ్ రాము, రికార్డ్ అసిస్టెంట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొనడం జరిగినది.

# పశువుల నీటి తొట్టెల నిర్మాణానికి భూమి పూజ

### డ్వామా పిడి సలీం భాష...



**కూడేరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కూడేరు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద శివాలయం దగ్గర ఉన్న గోశాల వద్ద, అంతరగంగరోడ్డు బాట వెంకటేశులు తోట దగ్గర కొత్తగా నిర్మాణం చేపడుతున్న పశువుల నీటి తొట్టెల నిర్మాణ భూమి పూజ కార్యక్రమనికి, డ్వామా పిడి సలీమ్ బాషా, కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ, హాజరయ్యారు. తర్వాత కార్యక్రమంలో మహిళా రైతు వెంకటలక్ష్మి పొలం నందు చేపట్టిన పారం పాండు పనిని పిడి గారు పర్యవేక్షించడం జరిగినది. కార్యక్రమంలో ఏపీడీ విజయ్ కుమార్, ఎంపీడీవోకుళ్ళాయి స్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు బాట వెంక టేశులు, జయ ప్రకాష్ గౌడ్, బొమ్మయ్య, సన్నిర ప్పగారి నారాయణ స్వామి, బొమ్మినేని చంద్ర గొల్లవెంకటేశులు యాదవ్, యదమల ధనుంజయ,స్టోర్ డీలర్ శివ , చిన్న ఈశ్వరయ్య, అంకె బీమన్న, శ్రీధర నాయుడు, కదిరెప్ప గారి వెంకటేశులు, పిశ్రీనివా సులు, ముత్యాలు, సంగప్ప,నారాయణ స్వామి వారు, ఉపాధి హామీ సిబ్బంది ఈసీ రాజేష్ కుమార్, సాంకేతిక సహాయకులు అనిల్ కుమా ర్, కోమల, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్ కూడేరు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వలసలు నివారించడమే లక్ష్యంగా ఉపాధి పనులు కల్పించాలి

### అవగాహన కల్పించడంలో జిల్లాలోని వెనుకబడిన ఉరవకొండ క్లస్టర్

### డ్వామా పీడీ సలీం భాష



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** క్లస్టర్ పరిధిలోని అన్ని మండలాల్లో రైతులు, రైతు కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా నివారించడమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యమని డ్వామా పీ డీ సలీం భాష తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో క్లస్టర్ పరిధిలోని ఉరవకొండ, వజ్రకరూర్ ఉపాధి అధికారులు, సిబ్బందికి ఏపీడి విజయ్ కుమార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డ్వామా పీడీ సలీం భాష పాల్గొనగా ఎంపీడీవో రవి ప్రసాద్, ఉపాధి ఏపీవోలు, సిబ్బంది హాజరయ్యారు. పీడీ సలీం భాష మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరికి పనులు కల్పించడమే గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్దేశం అని గుర్తు చేశారు. గ్రామ పరిధిలో పనులను గుర్తించి వాటి నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టడం తమ వంతు బాధ్యతగా భావించాలని అవగాహన కల్పించారు. నీటి కుంటల నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. క్లస్టర్ పరిధిలో అవసరం ఉన్న ప్రతి చోట పశువులు, మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు మంజూరు చేసి, ప్రతి కూలికి 100 రోజుల పని కల్పించాలని సూచించారు. ఉపాధి పనుల పై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన పెంచాలని, ఉపాధి పనులు కల్పించడంలో జిల్లాలోనే ఉరవకొండ క్లస్టర్ వెనకబడి ఉందని అసహనం వ్యక్తం చేశారు. ఉపాధి అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఉపాధి పనులు కల్పించడంలో పురోగతి సాధించాలని పీడీ సలీం భాష తెలిపారు. అలాగే ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష యోజన పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, వజ్రకరూర్ ఏపీవోలు విమల, లక్ష్మీకాంతా బాయి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# సాంఘిక విప్లవకారుడు, సంఘసంస్కర్త బసవేశ్వరుడు

### ఘనంగా జగజ్యోతి విశ్వగురు మహాత్మా బసవేశ్వర స్వామి 894వ జయంతి వేడుకలు



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** లింగాయత్ ధర్మ వ్యవస్థాపకుడు, సంఘసంస్కర్త, సాంఘిక విప్లవకారుడు బసవేశ్వరుడని వజ్రకరూర్ తహసిల్దార్ నయాజ్ అహ్మద్, ఉపతహసిల్దార్ నరేష్, సామాజిక సేవకులు ఎంపీ మల్లికార్జున తెలిపారు. బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో లింగాయత్ ధర్మస్థాపకుడు, విశ్వగురు మహాత్మ బసవేశ్వర స్వామి 894వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వ గురు బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషులందరూ ఒకటేనని, స్త్రీ, పురుషులు అన్న భేదం లేదని, భక్తి కన్న సత్ప్రవర్తనే ముఖ్యమని వీరశైవ సాంప్రదాయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లిన సాంఘిక విప్లవకారుడు బసవేశ్వరుడు అని కీర్తించారు. ఈయన బసవన్న, బసవుడు, విశ్వగురు, మహాత్మా గా కీర్తిస్తున్నట్లు తెలిపారు. కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడు అని తెలిపారు. బసవేశ్వరుడి బోధనలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆరోగ్య విస్తరణ అధికారి హాజీ పట్టా కాజాపీరా, సామాజిక కార్యకర్త బెంజిమెన్, మీసేవ నిర్వాహకులు శ్రీనాథ్ గౌడ్, మండల సర్వేయర్ మంజుల, జనసేన మండల కన్వీనర్ కేశవ్, వీఆర్వో భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్‌టీయు జిల్లా కార్యదర్శిగా అనిల్ కుమార్ గౌడ్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైయస్సార్‌టీయు జిల్లా కార్యదర్శిగా అనిల్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం వైసీపీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. బీసీలకు సముచిత స్థానం వైయస్సాఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, బీసీల అభ్యున్నతి కోసం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నగర శాఖ ఎన్నికలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నగర శాఖ ఎన్నికలు స్థానిక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యాలయంలో 04.05.2025 ఆదివారం ఉదయము 10 గంటలకు జరుగునని, ఈ ఎన్నికలకు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ రాము నాయక్ మరియు సహాధ్యక్షుడు శ్రీ వేణుగోపాల్ గారు ఎన్నికల అధికారులుగా నియమించడం జరిగింది అని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ తెలియజేశారు. కావున ఉద్యోగులు విరివిగా పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు విస్తృత అవగాహన

### రెడ్స్ వ్యవస్థాపక అధ్యక్షురాలు బానుజ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెళ్లిళ్లకు నిలయాలైన దేవాలయాలు, కళ్యాణ మందిరాలను వేదికగా చేసుకుని, అక్కడ పోగైన పెళ్లి జనంతో మమే కమై వారిలో బాల్య వివాహాల నిర్మూ లనపై విస్తృత అవగాహన కల్పిస్తున్నా మని రెడ్స్ ఎన్జీవో చైర్మన్ భానుజ తెలిపారు. బుధవారం అక్షయ తృతీయ ను పురస్కరించుకొని ప్రసిద్ధ పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో బాలవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అక్కడ పెళ్లయిన వధూవరులు, వారి పెళ్లి బృందంతో మమేకమై నిర్దేశిత వయసులోపు వివాహాలు చేసుకుంటే జరిగే అనర్థాలపై తెలియజేయడం తమ వంతు బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో బాల్యవివాహాలు చాప కింద నీరులా జరిగిపోతున్నాయని, వాటిని అరికట్టడమే లక్ష్యంగా రెడ్స్ ఎన్జీవో సంస్థ పోరాటం చేస్తున్నట్లు గుర్తు చేశారు. బాల్యవి వాహాలతో కలిగే అనర్థాలపై అవకాశం ఉన్న ప్రతి చోట అవగాహన కల్పిస్తున్న ట్లు తెలిపారు. చిన్నతనంలో వివాహాలు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు, ప్రసవ సమయంలో తల్లి బిడ్డకు ప్రాణాపాయం జరిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఎక్కడ బాల్యవివాహాలు జరిగినా చైల్డ్ హెల్ప్ లైన్ 1930తో పాటు 100, 112, 121 మొబైల్ నంబర్లకు సమాచారం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది అనిత, జయమ్మ, బాలు, షేక్షానిపల్లి పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, సచివాలయ మహిళ సంరక్షణ కార్యదర్శి ప్రవీణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రబియా తదితరులు పాల్గొన్నారు.

# పామిడి ఇంఛార్జ్ తహసీల్దార్‌గా ఉషారాణి



**పామిడి, మేజర్ న్యూస్ :** పామిడి మండల ఇంఛార్జ్ తహసీల్దార్గా ఉషా రాణి బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. ప్రస్తుత తహసీల్దార్ శ్రీధరమూర్తి ఈ నెల 10వ తేదీ వరకూ సెలవు పెట్టడంతో పెద్దవడుగూరు తహసీల్దార్ అయిన ఉషారాణి ఇంఛార్జ్ తహసీల్దార్గా బాధ్యతలు అప్పగించారు. రైతులకు, విద్యార్థులకు అందుబా టులో ఉంటా నని ఆమె తెలిపారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

# ఎంఎల్పిహెచ్ డిమాండ్లను పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలి

### నిరవధిక సమ్మెకు మండల వైద్య అధికారికి వినతిపత్రం అందజేసిన ఎంఎల్పి హెచ్ బృందం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** తమ డిమాండ్లు ను పరిష్కారంకు నోచుకో లేని ఉండడంతో , ఎంఎల్పిహెచ్ఎల్ బృందం మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ కు బుధవారం కలిసి నిర్వహించే నిరవధిక సమ్మె కు వెళ్తున్నన్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్ పీహెచ్లు మల్లికా, జావహరి, సహెరి, అమరావతి, సుకన్య, భువనేశ్వరి,

### కెజిబివిల్లో నాన్ టీచింగ్ ఉద్యోగాల దరఖాస్తుకు...

# మే 3వ తేదీకి గడువు పెంపు

### ఏపీ సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కస్తూరిబాయ్ గాంధీ బాలికల విద్యాలయాల్లో (కె.జి.బి.వి ల్లో ) నాన్ టీచింగ్ ఉద్యోగాల దరఖాస్తుకు ఈ నెల (మే) 3 వ తేదీ వరకు గడువు పెంచినట్లు ఏపీ సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో – ఆర్డినేటర్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. నాన్ టీచింగ్ ఉద్యోగాలకు తొలుత 2025 ఏప్రిల్ 4 వ తేదీ వరకు గడువు ప్రకటించినట్లు గుర్తు చేశారు. 2025 మే 3 వ తేదీ వరకు గడువు పెంచినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన అభ్యర్థులు స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మే 3వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులు సమర్పించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# కస్తూరిబాయి నాన్ టీచింగ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కస్తూరి బాయి గాంధీ బాలికల విద్యాలయాల యందు నాన్ టీచింగ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోను అభ్యర్థులు దరఖాస్తు చేయు ఆఖరు తేదీ 30 ఏప్రిల్ నుండి 03 మే వరకు వరకు పొడిగించడమైనదని, కావున అర్హత గల అభ్యర్థులందరు మీ మండల కేంద్రం నందు గల మండల విద్యా శాఖాధికారి కార్యాలయము నందు మండల విద్యాధికారికి 03 మే సాయంత్రము 5గంటల లోగా దరఖాస్తులు సమర్పించవలేనని ఎంఈఓ తెలిపారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణం, పెద్దవడుగూరు మండల పరిధిలోని క్రిష్టిపాడు గ్రామంలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT - Tender Notice

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No. | 20 to 39/General Funds 2025-26/TO |
| 2. | Scope of Work | Desilting of Drains, Supply of chlorine Cylinders laying of Roads, Providing Highmast Lights and supply of Welcome Arches in the town |
| 3. | No.of works | 10 Nos |
| 4. | Estimate Cost | Rs. 3.50 to 39.00 Lakhs |

**Note:** The details of tender may be seen on e-procurement market Place available @ https://tender.apeprocurement.gov.in


Commissioner
Municipal Corporation
ANANTAPURAMU.

మోసాలు, పైరవీలు, విషపూరిత ప్రకటనలు, శ్యామ్ అన్న పేరు కంటే ఛ "మ్ గా తన నామకరణాన్ని వక్ర పనుల కోసమే అన్నట్లుగా మార్చేసుకున్నట్టు కనిపిస్తోంది ఆ కోచింగ్ నిర్వాహకుడు. తన పేరు అక్రమ సంపాదన కోసం ఆఖరికి ఆ కోచింగ్ సెంటర్ ను సర్కస్ కేంద్రంగా మార్చేసుకున్నట్లు కనిపిస్తోంది. మేజర్ న్యూస్ వర్ణిస్తున్న ఆ కోచింగ్ సర్కస్ లో ప్రభుత్వ బడి పంతుల్లే అసలైన రింగ్ మాస్టర్స్ అంటే మీరు నమ్ముతారా. అవును అదే నిజం పైకి కనిపిస్తున్న శ్యామ్ ఇనిస్టిట్యూ ట్ పైపైకి మాత్రమే మేడిపండులా కనిపిస్తుందట.

ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పాకల్లో కోచింగ్ తరగతులు నిర్వహిస్తూ ప్రభుత్వ బడిపంతుళ్ల ను సైతం చుక్క.. ముక్క.. ఆ పక్కకు.. బానిసలుగా మార్చి చూసినోళ్లంతా ఛ "మ్ అనేలా తన వశం చేసుకున్నాడని తెలిసింది. ఈ ప్రభుత్వ బడిపంతుళ్లు మాత్రమే కాదు సుమీ ఆ కోచింగ్ నిర్వహకుడు ఇచ్చే ఆ పసందైన విందుకోసం ఆ ఐఏఎస్ లు, అక్కడి ముఖ్య రాజకీయ నేతలు సైతం ఆయన చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారంటే మీరు నమ్ముతారా అదే నిజమని చెబుతున్నాయి అత్యంత విశ్వసనీయ వర్గాలు అంటున్నాయి.

# ఛ'మ్' కోచింగ్‌లో.. ప్రభుత్వ బడిపంతుల్లా సర్కస్!!

- కళ్ళు మూసుకున్న కూటమి ప్రభుత్వం
- యూట్యూబ్ ఛానల్స్ లో ఆన్లైన్ తరగతులతో బరితెగింపు
- పాకల్లో తరగతులు మాస్టర్లకు మందు పార్టీలు
- ఆ పసందైన విందుకోసం ఆ ఐఏఎస్ అధికారులే ప్రదక్షిణలా? టచ్ చేస్తే ఆ శ్యామ్ అంతటా మోసపూరితలే




ఆంజనేయులు. సోషల్ మెథడ్ గుంటూరు గవర్నమెంట్ స్కూల్ టీచర్



అరుణ్ కుమార్ తెలుగు మెథడ్ గవర్నమెంట్ టీచర్



శ్రీనివాసులు గవర్నమెంట్ టీచర్, నెల్లూరు

ఏపీ క్రైమ్, మేజర్ న్యూస్:

ఆ కోచింగ్ సర్కస్ లో ఆ ప్రభుత్వ రింగ్ మాస్టర్లు ఎవరు? శ్యామ్ అనే వ్యక్తి గతంలో ఎప్పుడూ డీఎస్సీ కోచింగ్ నడిపిన దాఖలాలు లేవు. కొందరు ముఖ్య అధికారులు, పాలకులను అడ్డం పెట్టుకొని బీసీ సంక్షేమ శాఖ డీఎస్సీ ఆన్లైన్ క్లాసెస్ కోసం టెండర్ నిర్వహించగా అర్హత లేకుండా అప్లై చేసి ఒడిసిపట్టాడు. ఇదే కాదు ఏ అర్హతలు లేకున్నా సోషల్ వెల్ఫేల్, ట్రైబల్ వెల్ఫేర్, ఆఫ్లైన్ కోచింగ్ కు అప్లై చేసి అందులో అందరికంటే ఎక్కువ అనుభవం ఉన్న సంస్థలకు తక్కువ సీట్లు వచ్చిన, ఛా "మ్ మాత్రం పైరవీలతో అందరి కంటే ఎక్కువ సీట్లు సాధించడం విశేషం. మొన్న ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో కూడా 200 ప్లస్ ఉద్యోగాలు శ్యామ్ [illegible]ంతమని సోషల్ మీడియా యూట్యూబ్ ఛానల్స్ లో ప్రకటనలు గుప్పించడం కోస మెరుపు. అసలు శ్యామ్ ఆ బ్యాచ్ కు గ్రూప్ టు కోచింగ్ అసలు ఇవ్వలేదట. అలా ఇలా మోసపూరిత ప్రకటనలతో ప్రభుత్వ బడి పంతులను తన పాక తరగతి గదుల్లో మందు విందు పొందుకు బానిసలుగా మార్చేసి అచ్చోటనే ఓ మినీ బార్ ఏర్పాటు చేసుకొని ఉన్నతంగా ఐఏఎస్ అధికారులను సైతం వసపరుచుకున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. ఏ ప్రభుత్వ నిబంధనల ప్రకారం తీసుకున్న పాకల్లో శిక్షణ తరగతులు నిర్వహించకూడ దన్న నిబంధన ఉంది. అలాంటి నిబంధనలు తుంగలో తొక్కి ఎందరో నిరుద్యోగుల మాన,ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని సమాచారం.

ప్రభుత్వ బడి దొంగ పంతుళ్లు వీరేనా? సోషల్ మెథడ్ లైవ్ బిజినెస్ క్లాస్. ప్రభుత్వ టీచర్‌తో తరగతులు చెప్పిస్తూ..

శ్యామ్ ఇన్టిట్యూట్ రోజు తప్పు మీద తప్పు చేస్తూ ఉన్నారు. గుంటూరు కు చెందిన ఆంజనేయులు అనే ప్రభుత్వ టీచర్ తో 45డేస్ లైవ్ కోచింగ్ ఇప్పిస్తున్నారు. శ్యామ్ ఆచార్య యాప్, యూట్యూబ్ లో ఈ కోర్సు కు 600 రూపాయలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ టీచర్ ప్రయివేటు కోచింగ్ ట్యూషన్ లకు దూరంగా ఉండాలి అని ఎన్ని రూల్స్ పెడుతున్న వీరు మాత్రం లెక్క జమా లేకుండా తమను ఎవరు ఏమి చేయలేరనే అహంతో విర్రవీగుతున్నారని తెలిసింది. ప్రభుత్వ టీచర్ లు పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పకుండా ఇలా అక్రమ సంపాదనకు బరితెగించడం పై, ఇలాంటి వారిని కూటమీ ప్రభుత్వం సమర్ధించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అది కూడా కోచింగ్ సెంటర్లలో ట్యూషన్లు చెప్పకూడదని నిబంధన ఉన్న తూచ్, కోచింగ్ సెంటర్ టీషర్టులు వేసుకొని అక్రమ సంపాదనతో అందరిని కళ్ళు ముయిస్తు న్నారనీ తెలిసింది. ఆచార్య యాప్ లో ఈయన కోర్సు అమ్ముతున్నారు అంటే ఎంత బరి తెగించారో అధికారులు ఆలోచించండి. డిఈ వో లు, ప్రభుత్వ పాఠశాల కమీషనర్ కోన శశిధర్, విజయ్ కూడా వీరితో లోపా యి కారి ఒప్పందం కుదుర్చుకొని పర్మిషన్ ఇచ్చారని రాష్ట్రంలోని పలువురు ఉపాధ్యాయులు, డీఎస్సీ అభ్యర్థులు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా తెలుగు మెథడ్ అరుణ్ కుమార్ విశాఖపట్నం జిల్లాలో ఎస్ జి టి టీచర్ . ఈయన శ్యామ్ తో పాటు కర్నూలు అశోక్, కనిగిరి టీచర్స్ ఇంకా చాలా అంటే డజన్ కి పైగా కోచింగ్ లలో చెబుతుంటారు ఈయన ఏకంగా సొంత యూట్యూబ్ ఛానల్, ఆన్లైన్ యాప్ ద్వారా కూడా ఇంకో రకమైన వ్యాపారం చేస్తున్నాడు. ఇదే కాదు మోటివేషన్ ముసుగులో తప్పుడు సమాచారం ఇస్తూ ఏకంగా 950 వీడియోలను యూట్యూబ్లో పొందపరిచి వ్యాపారాన్ని బాహటం చేశాడు. ఇంత చేస్తున్న వీరిపై జీఎస్టీ,, ఎడ్యుకేషన్ మంత్రి ఆ శాఖ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరో ఆసక్తికరమైన కథనంతో ఛా"మ్ కోచింగ్ లో జరిగే మరిన్ని వక్ర పనులు అడ్డదారులను మేజర్ న్యూస్ సాసోపేతంగా వెలుగులోకి తెస్తుందని తెలియజేస్తున్నాము.

## అనంత గుండెచప్పుడు ఆర్డీటీ..



మొదటి పేజీ తరువాయి

ఇప్పటివరకు కొన్ని లక్షల మంది ఆర్డిటి ద్వారా సాయమో.. లబ్ధో పొందారంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా బడుగు బలహీన దళిత గిరిజన దివ్యాం గులను ఆర్డిటి అక్కున చేర్చుకుంది. వారికి అవస రమైన సహాయం అందిస్తూ వచ్చింది. సొంత ఇంటి నిర్మాణం తమ జీవితంలో సాధ్యమవుతుందా అను కున్న ప్రజలకు సొంత ఇంటిని నిష్ణాతులైన సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో నిర్మించి ఇంటి తాళాలను అప్పగించింది రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్. ఇలా ఒక సంస్థ లక్షకు పైగా ఇళ్లను నిర్మిం చింది అంటే వారి సంకల్పం ఎంత బలమైనదో అవగతం అవుతుంది. వివాదాలకు దూరంగా.. రాజకీయాలకు అతీతంగా ఒకటా రెండా.. గత ఐదున్నర దశాబ్దాలుగా పేద విద్యార్థులు వికలాం గులు దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను నిర్వహిస్తోంది. జ్వరం వస్తేనా.. జబ్బు చేస్తేనా.. గర్భం దాల్చితేనా.. రూరల్ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు బత్తలపల్లి



కళ్యాణదుర్గం కనేకల్ ప్రాంతాల్లో ఆసు పత్రులను నిర్మించింది. మహిళల ఆర్థిక స్వాలంబన కోసం జీవనోపాధి.. నైపుణ్య శిక్షణల ద్వారా సాధికారత దిశగా అడుగులు వేసింది. భూగర్భ జలాల ఆవశ్యకతను ముందుగానే గుర్తేరిగి కరువు జిల్లాలో వందల సంఖ్యలో చెక్ డాం లను నిర్మిం చింది. ఉద్యానవన పంటల అభివృద్ధిలో భాగస్వా మ్యం అయింది. పర్యావరణ హితం కోరుతూ లక్షలాది మొక్కలను నాటి వాటిని సంరక్షించి చెట్లుగా చేసింది. గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతోమం ది ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి వారికి తర్ఫీదును ఇవ్వడం ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా తీర్చిదిద్దింది. అంతే కాదు సుమ అనంతపురం తో పాటు ఇప్పుడు శ్రీశైలం, నెల్లూరు గుంటూరు విజయవాడ తెలంగాణలోని మరో మూడు జిల్లాల్లో ఆర్ డి టి సేవలు అందిస్తోంది. ఆర్డిటి లేకపోతే అనంత అభివృద్ధి సంశయం లో పడుతుందంటే ఎలాంటి






సందేహం లేదు. ఆర్డిటి అనే సంస్థ లేకపోతే అనంతను ఊహించడం సాధ్యమే కాదు. అంతలా అనంతతో పెనవేసుకున్న ఆర్డిటి బంధం ఇప్పుడు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ లైసెన్స్ నిలుపుదలతో డోలాయమానంలో పడింది.

### సీఎం చంద్రబాబు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవ తీసుకోవాలని అనంతవాసుల విజ్ఞాపన..

ఆర్డిటి లేని అనంతను ఊహించడం అనితర సాధ్యం. జిల్లా ప్రజల గుండెచప్పుడుగా మారిన ఆర్డిటి సేవలను పునరుద్ధరింప చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చొరవ చూపాల్సిన అవస రం ఎంతైనా ఉంది. ఎన్డీఏ ప్రభుత్వంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఇక్కడి సమస్యలను.. ఆర్డిటి ఆవశ్యకతను వివరించాలని అనంతవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా సంఘాలు, క్రీడా సంఘాల ప్రతినిధులు సేవ్ ఆర్డిటి పేరిట వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. ఏదేమైనప్పటికీ ఆర్‌డిటి సేవలు అనంతలో మరింత విస్తృతంగా కొనసాగించేందుకు ప్రభుత్వాల సహకారం ఎంతయినా అవసరం. మరి ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తారా..?


## జేఎన్టీయూఏ బీటెక్ ఫలితాలు విడుదల..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో ఏప్రెల్ నెలలో నిర్వహించిన పరీక్షలు బి.టెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 20) రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. 98.62 శాతం ఎమ్‌సిఏ నాలుగవ సెమిస్టర్ (ఆర్ 21) రెగ్యులర్, సప్లిమెంటరీ పలితాలలో 92.15 శాతం, ఎంబీఏ నాలుగవ సెమిస్టర్ (ఆర్ 21) రెగ్యులర్, సప్లిమెంటరీ 88.47 శాతం, ఎమ్ ఎస్ సి ఒకటవ సెమిస్టర్ (ఆర్ 21) రెగ్యులర్, సప్లిమెంటరీ 85.00 శాతం ఫలితాలను సాధించారని, ఈ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య చేతుల మీదుగా ఉపకులపతి ఆఫీసు లో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్ అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ ఎం. అంకారావు, డాక్టర్ ఎస్. శ్రీధర్ తెలిపా రు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్‌సైట్‌ను సంప్రధించాలని తెలిపారు.

## పదవ తరగతిలో యాస్మిన్ అత్యద్భుత ప్రతిభ...

### 592 మార్కులతో శ్రీ సాయి ఎస్ ఎఫ్ స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థిని



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కళ్యాణ్ దుర్గం రోడ్డు భాగ్యనగర్ శ్రీ సాయి స్కూల్ విద్యార్థిని యాస్మిన్ పదవ తరగతిలో అత్యద్భుత ప్రతిభ కనబరిచింది. అనంతపురం జిల్లా సమాచార శాఖలో పనిచేస్తున్న కమల్ కుమార్తె యాస్మిన్ పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించింది. దీంతో ఆమెను పాఠశాల ఉపాధ్యాయులు యాజమాన్యం, డిపిఆర్‌ఓ కార్యాలయ అధికారులు సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## రొళ్ల మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న టిఎస్ఆర్టిసి ఎండి సజ్జనార్..



రొళ్ల మేజర్ న్యూస్: మండల పరిధిలో గల కొత్తపాలెం గ్రామంలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఆర్టీసీ,ఎండి సజ్జనార్ ఆలయంలో బుధవారం రోజు నిర్వహించిన ప్రత్యేక పూజ కళ్యాణోత్సవంలో పాల్గొని అనంతరం నూతనంగ నిర్మించబోతున్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు శంకుస్థాపన నిర్వహించారు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే ఎమ్మెస్,రాజు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసిన వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి



మడకశిర మేజర్ న్యూస్: తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం లో బుధవారం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆనందారంగారెడ్డిని మాజీ సీఎం జగన్ ఆప్యాయంగా పలకరిస్తూ, మడకశిర నియోజకవర్గ రాజకీయ స్థితిగతులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ విషయంపై ఆయన జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తూ, ఉమ్మడి జిల్లాల పేద ప్రజలకు అండగా నిలుస్తూ, పేద ప్రజలకు విద్య, వైద్యం, గృహాలను అందిస్తున్న ఆర్ డి టి సేవా సంస్థను కాపాడాలని ఆయన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి తో పాటు నితిన్ రెడ్డి ఉన్నారు.

## కందికుంట నారాయణమ్మ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

### - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



కదిరి రూరల్, మేజర్ న్యూస్: పట్టణ సమీపంలోని గట్ల వద్దనున్న కందికుంట నారాయణమ్మ కాలనీని బుధవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సందర్శించారు. ఇటీవల రోడ్డు విస్తరణ లో భాగంగా కదిరి హిందూపురం రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుగా మార్పు చేయడం జరిగింది. ప్రస్తుతం కాలనీ రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు. కాలనీ వాసులకు అనుగు ణంగా రోడ్డు ఏర్పాటు వెంటనే చర్ల చేపట్టా లని అధికారులకు ఆదేశించారు. అలాగే కాలనీలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పర్యటించి సమస్యలను కాలనీ వాసులను అడిగి ఎమ్మెల్యే తెలుసుకోవడం జరిగింది. కాలనీలో తాగునీరు, వీధి లైట్లు ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కాలనీ వాసులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన

పెద్దవడుగూరు. మేజర్ న్యూస్: మండలంలోని మిడుతూరు గ్రామంలో బుధవారం సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ పాల్గొన్నారు గ్రామాలలో అసమానతుల తొలగిపోయేలా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం మీకు కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఆర్థిక అసమానతుల తొలగిపోయాలా చూడాలన్నారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎప్పుడు పడితే అప్పుడు ఎస్సీ కేసులంటూ ముందుకు వెళ్లరాదని చెప్పారు ముఖ్యంగా మీ పిల్లల్ని బాగా చదివించుకొని ఉన్నతంగా జీవించాలని తెలిపారు అనంతరం గ్రామ ఎస్సీ కాలనీలో ఉంటున్న డ్రైనేజ్ కాలువల అధ్యయనంగా ఉంటున్నాయని వాటి పరిస్థితి ఒకసారి చూడాలని ప్రజలు కోరగా ఆయా శాఖ అధికారులతో ఆయన చర్చించి వాటిని వెంటనే పరిష్కరించేలా చూడాలని చెప్పారు సమావేశానికి ఎంపీడీవో రాకపోవడంతో ఆయన జేసి అగ్రహం వ్యక్తం చేశారు అలాగే పింఛన్లు ఇతర పథకాలు రాకుండా అడ్డుకుంటున్నారని తెలియజేయగా ప్రభుత్వ పథకాలను ఎవరు అడ్డుకునేందుకు వీల్లేదని మీకు కల్పించిన ప్రతి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని సూచించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉషారాణి ఎస్సై ఆంజనేయులు ఆర్ ఐ లహరిక పంచాయతీ రెవెన్యూ కార్య దర్శులు ఆంజనేయులు అంజి రామేశ్వర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి లక్ష్మీపతి సుంకన్న అనిల్ తదితరులు పాల్గొన్నారు



## విశ్వకర్మ యోజనపై విస్తృతంగా అవగాహన కల్పించాలి..

### - కలెక్టర్ టి.ఎస్.చేతన్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డి ఐ ఈ పి సి ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్ సమీక్ష 21 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు.పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద పట్టణ స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం అమలపై గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.

## ఘనంగా కొత్త పాళ్యం వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

### - వైద్యశాల భూమి పూజ కార్యక్రమం - హాజరైన తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

రొళ్ళ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొత్త పాళ్యం గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో బుధవారం స్వామివారికి కళ్యాణోత్సవ కార్యక్రమం ఆలయ అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కుంచిటీగ వక్కలిగ సాధికార సమితి కన్వీనియర్ పాండురంగప్ప హాజరయ్యారు. తొలుతగా ఈ శు భ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివార్ల తీర్థ ప్రసాదాలు అర్చకులు వారికి అందజేశారు. అనంతరం నూతన వైద్యశాల నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మండల కన్వీనర్లు,కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం దుర్ఘటన చాలా దురదృష్టకరం

### - తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసిన అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో సింహాచలం ఘటన చాలా దురదృష్టకరమని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతి చెందిన వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తుందన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలని కోరారు. రాష్ట్రంలో తిరుపతి తరువాత అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఆలయం సింహాచలం అప్పన్నదని ఒరిస్సా నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి ఆనవాయితీగా వస్తుంటారని తెలిపారు. సింహాచలం ఆలయంలో చందనోత్సవం కార్యక్రమానికి భక్తులు వేల సంఖ్యలో హాజరవుతుంటారన్నారు. భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పించాల్సిన ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. సింహాద్రి ఆలయం వద్ద 300 టికెట్ కౌంటర్ల వద్ద వేచి ఉన్న భక్తులపై గోడ కూలి ఏడు మంది మృతి చెందడం చాలా



బాధాకరమన్నారు. ఈ గోడను కూడా కొద్ది రోజుల ముందు నిర్మించారని వారి నిర్లక్ష్యానికి ఇది ప్రధాన నిదర్శనం అన్నారు. కేవలం తమ పబ్లిసిటీ కోసమే రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరి స్తోందని ప్రజలపై శ్రద్ధ పూర్తిగా విస్మరిస్తున్నారన్నారు. పబ్లిసిటీని విడిచి తగిన శ్రద్ధ చూపితే ఇలాంటి సంఘటనలు జరగవు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతి చెందిన వారి కుటుంబాలను, గాయపడిన వారి కుటుంబాలకు భరోసాను కల్పించాలని ఆయన కోరారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు

కదిరిటౌన్, మేజర్ న్యూస్ : అక్షయ తృతీయ సందర్భంగా సమత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కదిరి డివిజన్లోని దేవాలయాలు, చర్చిలు, మసీ దులలో మత గురు వులకు, మత పెద్దలకు బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్ సమత స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాస నాయుడు మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం 2030 సంవత్సరం కల్లా బాల్యవివాహాలు లేని భారతదేశాన్ని చేయాలనే సంకల్పంతో “బాల్య వివాహ రహిత భారతదేశం” అనే ఒక కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేయడం జరుగుతుంది. అందులో భాగంగా జస్ట్ రైట్స్ సంస్థ సహకారంతో సమత స్వచ్ఛంద సంస్థ కూడా సత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లా లలో బాల్య వివాహాల నివారణ కోసం కృషి చేస్తున్నది. బాల్యవివాహాలు మూల కారణాలను అన్వేషించి, మత పెద్దలు ఆ మూల కారణాలను పరిష్కరించుకునే దిశగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వానికి కూడా సమాచారాన్ని




తెలియజేయాలని చెప్పారు. జనన ధ్రువపత్రం లేదా పాఠశాల ధ్రువపత్రాలను పరిశీలించి, బాలికలకు 18 సంవత్సరాలు నిండి, బాలురకు 21 సంవత్సరాలు పూర్తి అయి ఉంటేనే పెళ్లికి అనుమతించాలని వారికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా మీ ప్రదేశంలో ఏ పెళ్లి జరిగిన వివాహ రిజిస్ట్రేషన్ తప్పనిసరి గా చేయించడంలో మీరు సహకరించాలని కోరడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి గాయాలు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండలంలోని కాశేపల్లి టోల్ ప్లాజా వద్ద బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. బెంగళూరు నుంచి ఆర్టిసి బస్సు హైదరాబాద్‌కు వెళ్తుండగా ఇక్కడికి రాగానే ముందు వెళ్తున్న లారీని క్రాస్ చేస్తున్న సమయంలో బస్సు ఢీకొంది ముందు భాగంలో ఉన్న గుత్తికి చెందిన దశ కంటేశ్వర్ రెడ్డి పావని ప్రవళిక కర్నూలుకు చెందిన సుహెల్ న పీస్ ఆత్మకూరు కు చెందిన శరత్ మరో ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడినట్లు చెప్పారు. వీరికి చికిత్స కోసం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు

## ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ





పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని అనుంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారంతో ఘనంగా మ ఎగిశాయి. ఈ సందర్భంగా బుధవారం ఉదయం వివిధ ప్రత్యేక పూజానంతరం యంత్ర ప్రతిష్ఠ, బింబి ప్రతిష్ఠ, బొడ్డురాయి ప్రతిష్ఠ, శిఖర ధ్వజస్థంబ ప్రతిష్ఠ వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకలకు టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, టీడీపీ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పత్తి హిమబిందు, పీజేఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు చైర్మన్, టీడీపీ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి హాజరై స్వామి వారినిదర్శించుకున్నారు. భకులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు..

### – ఎద్దులపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్





పామిడి, మేజర్ న్యూస్: ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీ డాక్టర్లుకు చెలగాటం వద్దని ఎద్దులపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ హెచ్చరిం చారు. మండలంలోని ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆర్ఎంపీ డాక్టర్లతో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రథమ చికిత్సా కేంద్రానికి వచ్చే ప్రతి పేషెంట్ వివరాలు రికార్డులో పొం దుపరచాలన్నారు. ప్రథమ చికిత్స సేవలు మాత్రమే చేయాలన్నారు. రోగులకు మందులు సూచించడం, ఇంజెక్షన్లు, ఐవీ ద్రవాలను ఇవ్వకూడదన్నారు. ఎలాంటి శస్త్ర చికిత్సలు నిర్వహించకూడదన్నారు. బెడ్లు, ఐవీ స్టాండ్లను ఉంచకూడదన్నారు. అసోసియేషన్ సర్టిఫికేట్లను రాష్ట్ర ప్రభుత్వ వైద్య మండలి గుర్తించలేదన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీరామిరెడ్డి, వైద్య సిబ్బంది, ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

### – సివిల్ రైస్ డే సందర్భంగా బత్తలపల్లి ఎస్సై

బత్తలపల్లి మేజర్ న్యూస్: బత్తలపల్లి మండలంలోని అప్పారాచెర్వు గ్రామంలోని ఎస్సీ కాలనీలో బుధవారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బత్తలపల్లి మండల రెవెన్యూ అధికారి స్వర్ణలత, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సోమశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ స్వర్ణలత కాలనీలోని ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారి వివరాలను నమోదు చేసుకున్నారు. ఎవరైనా సంక్షేమ పథకాల కోసం ఎదురు చూస్తుంటే కార్యాలయానికి వచ్చి కలవాలని, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్సై సోమశేఖర్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరైనా వారి స్వేచ్ఛకు భంగం కలిగిస్తే లేదా కులం పేరుతో దూషిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకా కుండా, ఎస్సీ/ఎస్టీ చట్టం యొక్క ప్రాముఖ్యతను, మహిళల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలను, పెరుగు తున్న సైబర్ నేరాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని ఆయన వివరిం చారు. కార్యక్రమం పోలీస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో వారాహి మాత హోమం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** హైందవ సంస్కృతి సాంప్రదాయాలలో అత్యంత పవిత్రమైన, ప్రాముఖ్యత కలిగిన అక్షయ తృతీయ సందర్భంగా స్థానిక శ్రీ గణేశ హరిహర దేవాలయంలో దాతలు నామాపద్మ నాభం, శైలజా దంప తులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వారాహి మాత పూజలు, వారాహి హోమం, మృత్యుంజయ హోమం, ప్రత్యేక పూజలను వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా నిర్వహించిన హోమాలు, పూజలు ప్రత్యేక తను బ్రహ్మశ్రీ రాజేంద్రప్రసాద్ శర్మ ఈ విధంగా తెలియజేశారు. అక్షయ తృతీయ శు భకార్యాల కే కాక, శాశ్వత పుణ్య సాధనకు ఉత్తమమైన రోజు అని అన్నారు. ప్రస్తుతం అక్షయ తృతీయ నాడు విలువైన బంగారం, వెండి, ఆభరణాలు కొనుగోలు చేయడం సంప్రదాయంగా భావిస్తున్నారని, పుణ్యం పెరగడానికి, పుణ్యలోక ప్రాప్తి పొందడానికి ప్రతి ఒక్కరూ తమ స్థాయి మేరకు ప్రజలకు ఉపయోగపడేలా పుణ్య కార్యకలాపాలు చేయాలన్నారు. అన్న పూర్ణాదేవి ఈ పవిత్ర రోజున జన్మించడం జరిగిందని శాస్త్రాలు తెలుపుతున్నాయన్నారు, ఈ రోజు ఆశ్రమాల లోని వృద్ధులకు అన్నదానం చేయడం వలన అన్నపూర్ణాదేవి ఆశీస్సు లు, ధనం, సుఖం, శుభ ఆరంభానికి ఆశీర్వాదం లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో సకల కార్య సిద్ధార్థం గణపతి హోమం, అకాల వ్యాధి, అకాల మృత్యు నివారణార్థం మృత్యుంజయ హోమం, గ్రామాలు పాడిపంటలు సుఖ శాంతులు ఐక్యతతో మెలగడానికి, శత్రు వినాశార్థం శ్రీ వారాహి మాత హోమం, గణపతి, నవగ్రహ, మండపం పూజ, వేద పారాయణం కలశ స్థాపన కార్యక్రమాలను బ్రహ్మశ్రీ రాజేంద్ర ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు రఘునాథ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆర్డిటిని తద్వారా కరువు ప్రాంతాన్ని సంరక్షించుకుందాం

### – అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గత 60 సంవత్సరా లుగా కరువు పీడిత ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం అభివృద్ధితో పాటు పేదలకు నాణ్య మైన విద్య వైద్య సేవలను అందిస్తూ కరువు పీడిత ప్రాంతా ల పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఆర్డిటి సమస్త ఉనికి పరిరక్షణకు వారి సేవలు నిరంతరా యంగా కొనసాగించ డానికి ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా అండగా నిలవాలని వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాల నాయకులు బుధ వారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నాడు రాష్ట్రంలో కరువు ప్రాంతాల్లో నిరుపేదలు ఎదుర్కొంటున్నదుర్భర పరిస్థితులను గుర్తించి, పేద ప్రజలకు సేవలు అందించాలన్న ఆశయంతో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జిల్లా లో ఆర్డిటి సంస్థను నెలకొల్పడం జరిగిందన్నారు. విదేశీ దాతలు అందించి విరాళాలతో జిల్లాలోని నిరుపేదల అభివృద్ధికి, విద్యా వైద్య సౌకర్యాలు అందించడానికి, మహిళా సాధికారత కోసం వారు కృషి చేస్తూ జిల్లా అభివృద్ధికి ప్రాధాన్యత కలిగి ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నూతన విధానం కారణంగా విదేశీ విరాళాలు అందక సంస్థ ఉనికి ప్రశ్నా ర్థకంగా మారిందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడక, చట్టబద్ధం గా ప్రజలకు సేవలందిస్తున్న సంస్థ కు విరాళాలు నిలిచి పోయిన జిల్లాలో వారంధిస్తున్న విద్యా వైద్య అభివృద్ధి సంక్షేమ , మహిళా స్వయం సాధికారత అందకుండా పోయే ప్రమాదం ఎంతైనా ఉందన్నారు. ఆర్డిటి అందిస్తున్న సేవలు నిరంతరాయంగా కొనసాగేలా ప్రభు త్వాలు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ మేరకు తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఎల్ కృష్ణయ్య, ఆర్డిటి లబ్ధిదారులు, సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, తిప్పయ్య, టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆదినారాయణ, దండోరా అధ్యక్షులు కోటప్ప, వివిధ ప్రజా సంఘాల వారు పాల్గొన్నారు.

## గర్భిణుల్లో రక్తహీనత నివారణే లక్ష్యం

### – సూపర్ వైజర్ రజిత కొండసాని



గోరంట్ల, మేజర్ న్యూస్ : గర్భిణీలు రక్తహీన తకు గురికాకుండా కాపాడటమే లక్ష్యమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత కొండసాని అన్నా రు. పోషణ్ పక్వాడా పక్షోత్సవాల్లో భాగంగా గోరంట్ల ఉర్దూ స్కూల్లో ఏర్పాటు చేసిన పోషణ్ పక్వాడా కార్యక్రమం గురించి ఆమె మాట్లాడారు. గర్భిణీలు ఆరోగ్యంగా ఉండేందుకు నిత్యం అధిక మోతాదులో ఆకుకూరలు, కూరగాయలు చిరుధాన్యాలు తీసుకోవా లన్నారు. జీవితంలో మొదటి 1000 రోజులు అత్యంత కీలకమైనవని, గర్భస్థ దశలోనే శిశువు మెదడు ఎదుగుదల జరుగుతుందన్నారు. మారుమూల గ్రామాల్లో తండాలలో ప్రజల్లో అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓలు జాన్ రెడ్డప్ప, గోపాల్, మెడికల్ ఆఫీసర్ వాసు, వెలుగు సిసి ఉర్దూ స్కూల్ హెడ్మాస్టర్ ఫిరోజ్, సూపర్వైజర్ నాగరాణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన ఉండాలి



తనకల్లు, మేజర్ న్యూస్ : చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కదిరి డి.ఎస్.పి శివ నారాయ ణ స్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీలో బుధవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు సమస్యలపై స్పందించాలన్నారు. ఫోన్‌లో ఈ శక్తి ఆప్ మహిళలకు, బాలికలకు ఉపయోగపడుతుం దన్నారు. అలాగే 100, 112, లాంటి ఫోన్ చేస్తే వెంటనే పోలీసులు సహాయం పొందగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపి, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున రావు, ఆర్ ఐ నాగేశ్వరరావు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆరుద్ర శ్రీనివాస్, మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## నీటి తొట్ల నిర్మాణం చేపట్టండి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : గ్రామాలలో మంజూరైన నీటితొట్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు క్షేత్ర సాంకేతిక సహాయకులు చొరవ చూపాలని ఉపాధి హామీ పథకం ఏపీడి పుల్లారెడ్డి పేర్కొన్నారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో భారీ సాహెబ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం సిబ్బందికి సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ పశు వులకు నీటి తొట్ల నిర్మాణం లో నిర్లక్ష్యం వహించరాదని జిల్లాలో నీటినిర్మాణంలో వెనుకబడి ఉన్నారని మూడు రోజుల్లో తొట్లను పూర్తి చేయాలని సూచించారు. అలాగే 385 పారం పండు గుంతలను కవించుటకు జూన్ 30వ తేదీకి మండల వ్యాప్తంగా టార్గెట్ పూర్తి చేయాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి పిఎం ఎస్ బి వై పథకం కింద 20 కట్టించాలని చెప్పారు. ఆరోగ్యశాఖ ద్వారా పనులు జరుగుతున్న ప్రదేశంలో వడదెబ్బకు గురికాకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. 2025- 26 సంవత్సరానికి ఉద్యాన శాఖ కింద పండ్ల మొక్కలు పెంపొందించేందుకు రైతులు జాబితాను తయారు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస ఐటిఐ కళాశాల వద్ద డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలి

### – ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహామూర్తి



హిందూపురం మేజర్ న్యూస్: శ్రీనివాస ఐటిఐ కళాశాల వద్ద డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలని బుధవారం స్థానిక పట్టణంలోని మున్సిపల్ అధికారి కి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహామూర్తి మాట్లాడుతూ 34వ వార్డు లో ఉన్న ఐటిఐ కళాశాల నందు డ్రైనేజ్ కాలువ ఏర్పాటు చేసి అక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మురికి కాలువ అక్కడ ఉండడంతో విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారని, కాలువ నిర్మించకపోవడం తో వర్షాకాలంలో కళాశాలకు రాకపోకలకు అంతరాయం కలుగుతున్నదని కావున ఈ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తజాముల్, బాలగంగాధర్, సోమశేఖర్, ప్రసాద్, కిషోర్, రాఘవేంద్ర, భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు.

## తృప్తినిచ్చే ఉద్యోగం చేయడం అదృష్టంగా భావించాలి



కదిరి, మేజర్ న్యూస్ : ప్రజా రవణా సంస్థ లో ప్రయాణీకులకు సంతృ ప్తి కలిగేలా సేవలందించి, వయో రీత్యా పదవీ విరమణ చేయుచున్న జి.కృష్ణయ్య శేష జీవితం ఆనందంగా గడపాలని కదిరి డిపో రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు హరి మోహన్ తెలిపారు. బుధవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆఫీసు నందు కృష్ణయ్య పదవీ విరమణ సభను ఘనంగా నిర్వహించారు. 28 సంవత్సరాలు కండక్టర్ గా, 10 ఏళ్ళు అసిస్టెంట్ డిపో క్లర్క్ గా కదిరి డిపో నందు విశేష సేవలందించి, అందరి ఆదరాభిమానాలు గైకొన్నాడని కార్యదర్శి బైరిశెట్టి తెలిపారు. తాను ఆర్టీసీ సంస్థలో విధులను సమర్థవంత ముగా నిర్వహించి, ఎలాంటి క్రమశిక్షణా చర్యలకు లోను కాకుండా ఉద్యోగం చేయడము తన అదృష్టమని కృష్ణయ్య తెలిపారు. ఆర్టీసీకి తాను రుణపడివుంటానని, తన పిల్లలు మంచి ఉద్యోగాలలో రాణిస్తున్నారని..తాను ఆర్టీసీ లో చేసిన నిజాయితీ సేవలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి. రమణ, రామకృష్ణ ప్రభాకర్ రెడ్డి, పులి శ్రీనివాసులు,భాస్కర్, ఈశ్వర్ రెడ్డి, రవీంద్ర, బాష, ఎస్.సి.ఎం.బాష, నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎం మైనుద్దీన్ పదవీ విరమణ మహోత్సవం



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల గంగిరెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయులు బి. మైనుద్దీన్ పదవి విరమణ కార్యక్రమం బుధవారం ఎంఆర్ సి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప, కదిరి మండల విద్యాశాఖ అధికారి చెన్న కృష్ణ, డి సిఈబి చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఉర్దూ ఎ ఎం ఓ మాలిక్, మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, యుటిఎఫ్ నాయకులు డి శ్రీనివాసులు, వి. శ్రీనివాసు లు, సి. తాహేర్ వలి, ఆనంద్, నాయకులు బహు ఉద్దీన్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మైనుద్దీన్ శేష జీవితాన్ని సాఫీగా సాగాలని కోరారు.. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారిని పూలమాలలు దృశ్యాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ ప్రధాన ఉపాధ్యాయులు షమీం భాను, జనార్ధన్ మధుసూదన్ రెడ్డి రాజేష్, కాజా మొహియుద్దీన్, సురేష్, రమేష్, సుధాకర్, భార్గవ, ఫయాజ్, జాబి ఉల్లా, బ్రహ్మేంద్ర, రమణారెడ్డి, శంకర్ నాయక్ మహేష్ పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి, అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట

### – పాల్గొన్న డాక్టర్ బత్తల హరిప్రసాద్



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని కే పూలకుంట గ్రామం, దామావాండ్లపల్లి నందు బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవిలా సమేత నూతనంగా నిర్మించిన ఆలయంలో స్వామి, అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ హాజరయ్యారు. స్వామి ,అమ్మవార్లకు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు ఆయన పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో మాట మంతి కలిపి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ బీసీ నాయకులు దశరథ నాయుడు, నరసింహులు , శీనా, పోలీస్ రెడ్డప్ప, దొడ్డప్ప, రమణ, రాజప్ప రాజశేఖర్, శ్రీనివాసులు, గోవిందు శ్రీనివాసులు రాజు, పూజారి వెంకటరమణ, ఆదినారాయణ, రామచంద్ర ,ఆదెప్ప , మిద్దె వెంకటరమణ, చంద్ర పాల్గొన్నారు.

# రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

### – ఎంపీటీసీలకు ప్రోటోకాల్ వర్తించదా? – అధికారుల తీరుపై ఎంపీపీ ఆగ్రహం




నల్లచెరువు, మేజర్ న్యూస్ : అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వ యంతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ రమణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో రఘునాథ్ గుప్త నేతృత్వంలో ఎంపీపీ రమణారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు శాఖ అధికారులు హాజరై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పథకా లను సభాముఖంగా చదివి వినిపించారు. ఎంపీపీ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి కృషి చేయాలని, కొన్ని గ్రామాల్లో కి వెళ్ళినప్పుడు సంబంధిత ప్రజా ప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వ కుండా అధికారులు కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత ప్రజా ప్రతి నిధుల పైన సైతం ఉంటుందని, అధి కారులు వాటిని గమనించి ముందు కెళ్లాలని హెచ్చరించారు. మం డలంలో కొద్దిమంది సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండకుండా మధ్యాహ్నం 12 నుంచి ఇంటి బాట పడుతున్నారని, ఉద్యోగరీత్యా మండల కేంద్రంలో ఉండా ల్సిన ఉద్యోగులు, ఆ సమయంలో కదిరి లో సైతం కనిపిస్తున్నారని. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన వీరు బాధ్యతారహితంగా విధులలో నిర్లక్ష్యాన్ని పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. విద్యా శాఖ నుండి మండల విద్యాధికారి తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ పది పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, స్కూల్ల నిర్వహణ వాటిపై ప్రభుత్వం నుండి విచ్చేసిన పలు విధి విధానాలను చదివి వినిపించారు. మండల వైద్యాధికారి కల్పనా రెడ్డి మాట్లాడుతూ సీజన్ వ్యాదులు. ప్రభుత్వం నుండి ప్రజలకు అందజేసి ఆరోగ్య వైద్య సేవలు గురించి తెలిపారు. ఇరిగేషన్ శాఖ నుండి ఏఈ ఆదెమ్మ మాట్లాడుతూ చెరువుల సంరక్షించుకోవడం మనందరి బాధ్యతని ఆయకట్టలు చెరువు కట్టల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి పై స్థాయి అధికారులకు పంపమని. అక్రమంగా చెరువుల్లో నుండి మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకొని వారి వాహనాలు సైతం సీజ్ చేయడం జరుగుతుందని అక్రమ మట్టి రవాణా చేస్తున్నట్లయితే తమ దృష్టికి తేవాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మండల వ్యవసాయ అధికారిని భారతి మాట్లాడుతూ ప్రభుత్వ సబ్సిడీతో ఉన్న పలు పరికరాల గురించి తెలియజేశారు. ఉద్యానవన శాఖ అధికారిని లావణ్య మాట్లాడు తూ పండ్ల మొక్కలు, తోటల పెంపకం కు ప్రభుత్వం ఇస్తున్న పథకాలు వివరాలు. ఇటీవల కాలంలో పంపిణీ చేసిన స్ప్రేయర్లు అందు బాటులోకి రానున్న పరికరాల గురించి సమగ్రంగా వివరించారు. తదితరు శాఖల నుండి అధికారులు హాజరై వారి శాఖ పరమైన పథకాలు సమగ్రంగా వివరించారు. ఎంపీటీసీలు, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం

### – పోషకాహార స్టాల్స్ ఏర్పాటు



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాల యం నందు బుధవారం అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యం లో పోషణ పక్వా డా కార్యక్రమాన్ని నిర్వహించారు. సిడిపిఓ జయంతి, సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో పోషకాహార పక్షోత్సవాల్లో భాగంగా వివిధ పౌష్టికాహార పదార్థాల ప్రదర్శన ను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎంపీడీఓ వెంకటరా మిరెడ్డి. హాజరై పోషకాహార పదార్థాలను పరిశీలించా రు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది సుకన్య ,శశి ,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారిగా సంపత్ కుమార్ నియామకం..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ గా సంపత్ కుమార్ నియమితుల య్యారు. తిరుపతిలో విద్యుత్ శాఖలో జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సంపత్ కుమార్ ను ప్రభుత్వం శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీగా నియమించింది. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ గా పనిచేస్తున్న సురేంద్రబాబు బుధవారం పదవి విరమణ పొందారు. శ్రీ సత్య సాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ గా నియమితులైన సంపత్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్టు ఆ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## ఎక్కడ మురుగు అక్కడే..

### – ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

### – ఆందోళన చెందుతున్న ప్రజలు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండలంలోని రావలుడికి గ్రామంలో పారిశుధ్యం పడ కేసింది. ఎక్కడ మురుగు అక్కడే పేరుకుపోయింది. డ్రైనేజీ కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తచెదారం పేరుకు పోవటంతో మురుగునీరు ముందుకు కదలడం లేదు. కొద్దిపాటి వర్షంపడినా మురుగునీరు రోడ్లపై చేరటంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. దీనికితోడు రోజుల తరబడి మురుగునీరు నిలిచిపోవటంతో దుర్గంధంతోపాటు దోమలు పెరిగిపో యాయి. దీంతో రాత్రి సమయాల్లో దోమలతో ప్రజలు అల్లాడుతున్నారు. డ్రైనేజీ కాలువలు శుభ్రం చెయ్యకపోవడంతో నెలల తరబడి పూడిక తీయకపోవడం తో దోమలతోపాటు వాతావరణం మార్పుతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు

**శివారు కాలనీల్లో సమస్య తీవ్రం**

శివారు కాలనీలో సమస్య తీవ్రంగా ఉంది. మురుగు కాలువలు కూడా సక్ర మంగా లేకపోవటంతో ఆయా కాలనీ వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ కాలువలు కూడా సక్రమంగా లేకపోవటంతో





మురుగు నీరు రోడ్లపై చేరి రోజులతరబడి నిలిపోతుంది. దీంతో రాకపోకలు చే యాలన్న కాలనీ వాసులు నానా ఇబ్బందులు పడుతు న్నారు. గ్రామంలోని ఎస్టీకాలనీ, సమస్య తీవ్రంగా ఉంది.

**పేరుకుపోతున్న మురుగు**

గ్రామాల్లో డ్రైనేజీ కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నా యి. దీంతో మురుగునీటి ప్రవాహంలేక ఎక్కడ మురుగు అక్కడే నిలిచిపోతుంది. డ్రైనేజీ కాలువలను శుభ్రంచేయకపోవటంతో , గడ్డిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. కనీసం మురుగు కాలువల్లో బ్లీచింగ్‌తోపాటు, దోమల నివారణ మందులను కూడా పిచికారి చేస్తున్న దాఖలాలు కనిపించ డంలేదు. అని స్థానికులు వాపోతున్నారు.

**సీజనల్ వ్యాధులపై ఆందోళన**

ప్రస్తుత వర్షాకాలంతోపాటు పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నామని సంబంధిత అధికారులు వీటి పై చొరవ చూపి మురుగునీరు మరియు ధ్వంసమైన మురుగు కాలవనం బాగు చేయవలసిందిగా కోరుతున్నామన్నారు.

**ఈ విషయంపై పంచాయతీ సెక్రెటరీ వివరణ కోరగా..**

ఎక్కడైతే డ్రైనేజీ కాలువలు మూసుకుపోయాయో అక్కడ మురుగు కాలువ నిర్మిస్తామని తెలిపారు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తొందర్లోనే నిర్మిస్తామని తెలిపారు.

## పేదింటి 'సరస్వతీ' పుత్రిక..
# 'మంగళకర' మార్కుల పతాక!

**- పీహెచ్ నాగలక్ష్మికి రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానం - టెన్త్, ఇంటర్లో వంద శాతం ఫలితాలు**

**- అత్యుత్తమ శిక్షణతోనే అగ్రస్థానం : చైర్మన్ సురేష్ కుమార్..**

**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఊహ తెలిసినప్పటి నుంచీ.. ఆ బాలికకు చదువంటే చాలా ఇష్టం. కానీ.. తల్లిదండ్రులకు తనను చదివించే ఆర్థిక స్తోమత లేదు. ఇల్లు గడవడమే గగనం. వేలకు వేలు ఫీజులు కట్టలేక 'తమ బిడ్డను ప్రభుత్వ పాఠశాలలో చదివిద్దాం' అనుకున్నారు. ఈ నేపథ్యంలో అనాథలు, పేద విద్యార్థులకు అన్నం పెట్టి విద్యాబుద్ధులు నేర్పుతున్న 'మంగళకర' విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఆశ్రయించారు. అలా ఒకటో తరగతి నుంచి ఎలాంటి ఒత్తిడి లేకుండా హాయిగా చదువుకుని.. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు సాధించింది పీహెచ్ నాగలక్ష్మి. శ్రీ సత్య సాయి జిల్లా, మడకశిర మండలం, కల్లుమర్రి గ్రామానికి చెందిన హనుమంతరాయప్ప (పౌల్ట్రీ నిర్వాహకుడు), రాజమ్మ కుమార్తె నాగలక్ష్మి. ఇంటర్లో 470 కి గాను 463 మార్కులు సాధించడంతో తమ కుమార్తె ప్రతిభకు వారు సంబరపడిపోతున్నారు. రాష్ట్రస్థాయిలో 'మంగళకర' కీర్తి పతాకాన్ని ఎగురవేసిన నాగలక్ష్మిని చైర్మన్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆర్య ప్రకాష్, ప్రిన్సిపాల్ జయచంద్రా రెడ్డి బుధవారం అభినందించారు.




### టెన్త్, ఇంటర్లో వంద శాతం ఫలితాలు

పుట్టపర్తి మండలం జగరాజుపల్లి వద్ద ఉన్న 'మంగళకర' విద్యాసంస్థలు విద్యార్థుల పాలిట 'మార్కుల' కల్పతరువుగా మారాయి. ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి డిగ్రీ దాకా ఇక్కడ తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా మాదిరిగానే 2024 - 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతితో పాటు, ఇంటర్మీడియట్లో 'మంగళకర' విద్యార్థులు వందకు వందశాతం ఫలితాలు సాధించడం విశేషం. పదవ తరగతి పరీక్షలకు మొత్తం 36 మంది హాజరుకాగా డి ప్రహక్షర అనే విద్యార్థిని 600 కు గాను 586 మార్కులు సాధించింది. మిగిలిన అందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. అలాగే మంగళకర జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు 51 మంది పరీక్షలకు హాజరుకాగా.. 470కి 463 మార్కులతో పీహెచ్ నాగలక్ష్మి చక్కటి ప్రతిభ కనబరిచింది. ఎంపీసీ గ్రూపులో రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానం సంపాదించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలోనూ 51 మంది పరీక్షలు రాయగా.. విద్యార్థి తౌపిక్ 1000కి 978 మార్కులు సాధించాడు. అధిక మార్కులతో ప్రతిభ చాటిన మంగళకర ఆణిముత్యాలను విద్యాసంస్థల యాజమాన్యం సురేష్ కుమార్, ఆర్య ప్రకాష్, హై స్కూల్ ప్రిన్సిపల్ సింధూజ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు అభినందించారు.

### అద్భుతమైన ఫలితాలు... ఆహ్లాదకర వాతావరణం

మామిళ్ళకుంట క్రాస్ నుంచి గోరంట్ల వెళ్లే ప్రధాన రహదారి పక్కనే జగరాజు పల్లి వద్ద సుమారు పదహారు ఎకరాల విశాలమైన ప్రాంతంలో మంగళకర విద్యాసంస్థలు ఏర్పాటు చేశారు. ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పదవ తరగతి దాకా హాస్టల్ వసతి కూడా ఉంది. డే స్కాలర్స్ కోసం దాదాపు 20 బస్సులు నడుపుతున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థుల చదువుల నిలయంగా విరాజిల్లుతోంది. క్రమశిక్షణకు, అద్భుతమైన ఫలితాలకు చిరునామాగా నిలుస్తున్న 'మంగళకర'లో ఫీజులు కూడా పేద విద్యార్థులకు సైతం అందుబాటులో ఉన్నాయి. విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం, అనుభవం, ప్రతిభ కలిగిన అధ్యాపక బృందం, అధునాతన ప్రయోగశాలలు, యోగా శిక్షణ, బాలబాలికలకు ప్రత్యేక హాస్టల్, బస్సు సౌకర్యం, వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు, మినరల్ వాటర్ మొదలైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. జేఈఈ, ఎన్ఈఈటి, ఈఏపి సెట్, సిఏ- సిపిటి వంటి పోటీ పరీక్షలతో పాటు ఐఐటిలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

### ఈ క్రెడిట్ అంతా 'మంగళకర' గురువులదే..

**- పీహెచ్ నాగలక్ష్మి, స్టేట్ టాపర్**



నన్ను 'మంగళకర' యాజమాన్యం ఒకటో తరగతి నుంచి సొంత కూతురు కన్నా ఎక్కువగా చూసుకుంటోంది. నేను నిజానికి ఆర్డినరీ స్టూడెంట్ ని. అలాంటి నాకు హైస్కూల్లోనూ, తర్వాత ఇంటర్ లోను మా గురువులు అద్భుతమైన శిక్షణ ఇచ్చారు. నేను ఇంటర్ ఎంపీసీలో రాష్ట్రస్థాయిలో నాలుగవ స్థానంలో నిలవగలిగాను అంటే ఈ క్రెడిట్ అంతా.. మంగళకర యాజమాన్యానిది, మా అధ్యాపకులదే. బీటెక్ పూర్తి చేసి ఇంజనీర్ కావాలన్నది నా ఆశయం.

### విద్యార్థులందరూ మా సొంత బిడ్డలే

**- సురేష్ కుమార్, చైర్మన్, మంగళకర విద్యాసంస్థలు**



మొదటినుంచి మా విద్యాసంస్థల విద్యార్థులందరినీ మా సొంత బిడ్డల్లా చూస్తున్నాం. రుచికరమైన పౌష్టికాహారాన్ని అందిస్తూ విద్యాబుద్ధులు చెప్పిస్తున్నాం. వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణను పెంపొందిస్తున్నాం. ఉన్నత విద్యార్హతలు కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇప్పిస్తున్నాం. ప్రతి ఏటా మా విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. కేరళ టీచర్లచే ట్యూషన్ సౌకర్యం కల్పించాం. మా పూర్వ విద్యార్థులు చాలామంది వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. 'మంగళకర' వ్యవస్థాపకురాలు రూత్ మాక్లిస్ మేడం గారి మానవీయతను, ఈ విద్యాసంస్థలను ఎంతోమంది పేద విద్యార్థులకు నీడనిచ్చే చదువుల వృక్షంగా పెంచి పోషించిన సత్య ప్రకాష్ కృషిని ఎన్నటికీ మరువలేం. భగవాన్ శ్రీ సత్య సాయి దీవెనలు, ఆశయాల స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని మంగళకర ఆణిముత్యాలను తల్లిదండ్రులు, సమాజానికి బహుమతిగా అందిస్తాం.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



### ఆరోగ్య సమస్యలు లేకుండా రిటైర్డ్ కావడం అదృష్టం

**- అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి**

**- పదవీ విరమణ పొందిన ఎస్బీ ఎస్ఐ గురుమూర్తికి ఘనంగా సన్మానం**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆరోగ్య సమస్యలు లేకుండా రిటైర్డ్ కావడం అదృష్టమని అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి అభిప్రాయపడ్డారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పదవీ విరమణ పొందిన ఎస్బీ ఎస్ఐ గురుమూర్తికి ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి పదవీ విరమణ పొందిన ఎస్ఐ గురుమూర్తికి వేసి శాలువాతో సత్కరించారు. జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ...ఎస్ఐ గురుమూర్తి పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన ఎస్ఐ సుమారు 35 సంవత్సరాలకు పైగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా పదవీ విరమణ చేస్తుండటం సంతోషమన్నారు. కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, ఎస్బీ ఎస్సైలు చౌదరి, వెంకటకృష్ణ మరియు ఎస్బీ సిబ్బంది, పదవీ విరమణ పొందిన ఎస్ఐ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### లింగాయత్ సంప్రదాయాన్ని రూపొందించడంలో బసవేశ్వరుడు కీలక పాత్ర పోషించాడు..

**- కలెక్టర్ టీఎస్ చేతన్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** లింగాయత్ సంప్రదాయాన్ని రూపొందించడంలో బసవేశ్వరుడు కీలక పాత్ర పోషించాడని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో 894వ బసవేశ్వరుడు జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ బసవేశ్వరుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారథి,డిఆర్డిఏ పీడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో బసవేశ్వరుడు ఒక్కడని,ఇతనిని బసవన్న , బసవుడు. విశ్వ గురువుని పిలుస్తారన్నారు.అన్నమయ్య, వేమన, వీర బ్రహ్మం భావాలలో విప్లవాత్మక మార్పులు రావడానికి పరోక్షంగా బసవేశ్వరుడు కారణమని తెలిపారు. బసవేశ్వరుని జీవిత గాథను పాల్కురికి సోమనాథుడు రచించిన బసవ పురాణం తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధమయ్యిందని,దేవుడికి ప్రజలకు మధ్య పూజారులు అవసరం లేదు,భక్తి కన్నా సత్ప్రవర్తనే ముఖ్యం, యజ్ఞ యాగాలు మూఢనమ్మకాలను పూర్తిగా వ్యతిరేకించాడన్నారు. విగ్రహారాధనను వ్యతిరేకించారని ,ప్రజలకు అందుబాటులో ఉండే రీతిగా వచనాలు రాశాడన్నారు.వీటిలో సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేది సాహిత్య పరంగా కూడా బసవేశ్వరుని వచనాలకు చక్కని గౌరవం లభించిందన్నారు.

### ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎంపీ బీకే



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చౌండూరు వాండ్లపల్లిలో కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయం మరియు విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాలలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారధి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ మెంబర్, గా ఉన్న సమయంలో దేవస్థానానికి 8లక్షల రూపాయలు టీటీడీ నిధుల నుంచి విడుదల చేయించినందుకుగాను పార్లమెంట్ సభ్యులను గ్రామస్తులు ఘనంగా సత్కరించారూ. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, నీల కంఠారెడ్డి, నరేంద్ర రాయల్, ఈశ్వరయ్య వెంకట రంగారెడ్డి, రవి మోహన్ బాలాజీ, జనసేన, బిజెపి, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





## ఆర్ కొట్టాల గ్రామంలో రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆర్ కొట్టాల గ్రామంలో బుధవారంకు రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కేశవరెడ్డి సహకారంతో రాజ్ ఫౌండేషన్ చైర్మన్ గోపాల్ నాయుడు, సెక్రెటరీ శ్రీనివాసులు ల ఆధ్వర్యంలో రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా హవళిగ హైస్కూల్ మోడల్ స్కూల్, కేజీబీవీ స్కూల్ , జడ్పీ హైస్కూల్ చీకులగురికి, గడేకల్ హై స్కూల్ , విడపనకల్ హైస్కూల్ నందు విద్యనభ్యసించి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం నందు 90% సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఆర్ కొట్టాల గ్రామంలో పదవ తరగతి పాసైన విద్యార్థులకు పై తరగతులు నందు బాగా చదువుకోవాలని బుక్స్ కొరకు 15 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం చేశారు. చైర్మన్ గోపాల్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లి పేరు, ప్రఖ్యాతలు సంపాదించాలని దేశానికి, కుటుంబానికి ఉపయోగపడే వారిగా తయారు కావాలన్నారు. తల్లిదండ్రులు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయకూడదని, ఎవరిని డ్రాప్ చేయకూడదని ప్రతి ఒక్కరిని బాగా చదివించాల తల్లిదండ్రులకు సూచించారు. చదువులో ముందుకెళ్లడానికి, సహాయం చేయడానికి రాజ్ ఫౌండేషన్ చేయూత నివ్వడానికి నిరంతరం ఉంటుందని ఆయన తెలిపారు. విడపనకల్ మండలంలో పదో తరగతి పరీక్షల్లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు స్కూల్ కి వెళ్లి ఆర్థిక సహాయం అందజేస్తామని ఆయన తెలిపారు. అనంతరం ఆర్ కొట్టాల గ్రామ స్కూల్ విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ చలపతి, ప్రధానోపాధ్యాయులు సురేష్, రాఘవ ప్రసాద్, మోడల్ స్కూల్ లెక్చరర్ స్వప్న, ఉపాధ్యాయ బృందం భాస్కర్, వసంతలక్ష్మి, శేషఫణిరాజు, జగదీష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏవో రాంప్రసాద్ మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో ఉదాసీన వైఖరిని వ్యతిరేకించండి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పరిపాలన అధికారి ఏవో రాంప్రసాద్ మహిళా సిబ్బంది పట్ల లైంగిక వేధింపులు, వికృత చేష్టలు, అవినీతి అక్రమాలపై 2024 డిసెంబర్ నుండి నేటి వరకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ, హాస్పిటల్స్ సిబ్బంది, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏవో రాంప్రసాద్ మీద చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పైన ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో మూడుసార్లు విచారణ కమిటీలు వచ్చి ఏవో పైన విచారణ చేపట్టి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీలు ఇచ్చిన ఏవో పైన చర్యలు తీసుకోనందుకు మరల సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరి తాడేపల్లిలోని వైద్య విధాన పరిషత్ కమిషనర్ కార్యాలయం దగ్గర ధర్నా చేసి నిరసన తెలపడం జరిగిందని గుంతకల్లు డివిజన్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కమిటీ కార్యదర్శి బి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 25/4/2025 తేదీన వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ సిరి ఐఏఎస్ ఏవో రాంప్రసాద్ ను పాలకొల్లు హాస్పిటల్ ఏవోగా బదిలీ చేస్తున్నామని శాఖపరమైన క్రమశిక్షణ చర్యలను పెండింగ్ లో ఉంచుతున్నామని ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని ఏవో రాంప్రసాద్ మీద ఈ విధంగా ఉత్తర్వులు ఇవ్వడం అంటే రాజకీయ ఒత్తుల మేరకే ఈ ఉత్తర్వులు ఇచ్చినారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏవో రాంప్రసాద్ పైన క్రమశిక్షణ చర్యలు చేపట్టడంలో పూర్తి వైఫల్యం చెందిన అవినీతి అక్రమాలకు మహిళల మీద లైంగిక వేధింపులకు పాల్పడే వారిని మరింత ప్రోత్సహించే విధంగా ఉన్నది. ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి. ఈ ఉత్తర్వుల పైన ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏవో రాంప్రసాద్ మీద చర్యలు తీసుకునేంతవరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ పోరాడుతుందన్నారు.

# సమిష్టి కృషితో బాల్య వివాహాలు అరికడదాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్:** అక్షయ తృతీయ సందర్భంగా జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ పిడి నాగమణి ఆదేశాల మేరకు కసాపురం ఆంజనేయ స్వామి దేవస్థానం నందు కసాపురం ఆంజనేయస్వామి దేవాలయం నందు బుధవారం ఐసిడిఎస్ మరియు ఐసిపిఎస్ వారి ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి బాల్య వివాహాల నిషేధ చట్టం మరియు బాల్య వివాహాల నిలుపుదల రూల్స్ 2023 మరియు జీవో ఎంఎస్ నెంబర్ 31, 39 2023 గురించి బాల్యవివాహాలు, బాలలపై జరిగే లైంగిక దాడులు నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కసాపురం దేవస్థానం నందు అక్షయ తృతీయ మంచి రోజు కనుక కసాపురం దేవస్థానం నందు బాల్యవివాహాలు జరగకుండా ఈవో వాణి ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి బాల్యవివాహాల పైన అవగాహన కల్పించడం అయినది.

ఈవో వాణి మాట్లాడుతూ ప్రధాన అర్చకులకు పూజారులకు మరియు టెంపుల్ నందు వివాహ నమోదు కార్యక్రమం అధికారులకు బాల్య వివాహాలు జరగకుండా చేయడానికి అధికారులకు బాల్య వివాహ నిర్మూలన చట్టం



గురించి వివరించారు. అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్ డి కృష్ణవేణి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలు చట్టపరమైన చర్యలు గురించి వివరించారు. బాల్య వివాహ నిర్మూలన కమిటీ అధికారులు, ఈవో వాణి మరియు డి సి పి యు ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశులు, కసాపురం టెంపుల్ ఇన్స్పెక్టర్ సీతారామ, ఐసిడిఎస్ సూపర్వైజర్ డి కృష్ణవేణి, మహిళా పోలీస్ అనూష, ప్రధాన అర్చకులు గరుడాచారి, గ్రామ కమిటీ బాల్య వివాహ అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు సుజాత, ఆదిలక్ష్మి, ఎస్తేరమ్మ, ఎం సుజాత, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## బాక్స్ క్రికెట్ అమన్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



**తాడిపత్రి మేజర్ న్యూస్:** బాక్స్ క్రికెట్ నిర్వాహకులు అమన్ ను పరామర్శించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి బుధవారం పరామర్శించారు. తాడిపత్రి పట్టణంలోని జెసి పార్క్ దగ్గర ఉన్న బాక్స్ క్రికెట్ ఇటీవల గాలి వాన బీభత్సవానికి కూలింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం బాక్స్ క్రికెట్ వద్దకు చేరుకుని పరిశీలించారు. మరోసారి ప్రకృతి వైపరీత్యా కారణాల కు గురు కాకుండా దృఢంగా నిర్మించుకోవాలని సూచించారు. ఏమైనా తన సహకారం కావాలంటే తనను కలవాలని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, జేసీ అభిమానులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రధాన కార్యదర్శిలుగా హల్లి నాగరాజు వేమన్న



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిలుగా రచ్చుమర్రి గ్రామానికి చెందిన హల్లి నాగరాజు మరియు ఊడే గోళం గ్రామానికి చెందిన వేమన్న ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిలు హల్లి నాగరాజు వేమన్న మాట్లాడుతూ మా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పజెప్పినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కి రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డికి నాపై నమ్మకం ఉంచి జిల్లా స్థానం నందు స్థానం కల్పించినందుకు పార్టీకి అహర్నిశలు కష్టపడి ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.



## ఘనంగా బసవ జయంతి ఉత్సవం

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** పెద్దవడుగూరు లో బసవ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు మండలంలోని పలు గ్రామాలకు చెందిన వీర శైల లింగాయతులు ఉదయం మహిళలు కలిసి బోనాలతో గ్రామపుర వీధుల గుండా ర్యాలీ ప్రదర్శనలతో వెళ్లి మూల గురువై బసవ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేపట్టారు అనంతరం సాయంత్రం వీర శైవ లింగాయతులు కలిసి నంది కోలాటం గ్రామ పూరవీధుల కుండా నిర్వహించగా పలువురిని ఆకట్టుకుంది.



## వాహన చోదకులు రహదారి నియమాలు పాటించాలి

### - సీఐ శ్రీహర్ష



**రాప్తాడు మేజర్ న్యూస్ :** వాహన చోదకులు ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించాలని సిఐ శ్రీహర్ష వాహన చోదకులకు సూచించారు . బుధవారం స్థానిక జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు అధిక లోడుతో ప్రయాణిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని అన్నారు అనుమతులు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు వృషభం మృతి..

## ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన




డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని పాత హడగాలి గ్రామానికి చెందిన బోయ నాగేంద్రకు చెందిన ఎద్దు పిడుగుపాటుకు బుధవారం మృతి చెందింది.. ఈ నేపథ్యంలో రైతు నాగేంద్ర మాట్లాడుతూ 1,20,000 పెట్టి జత ఎద్దులు కొనుగోలు చేయడం జరిగిందని పిడుగుపాటుకు గురై ఒక ఎద్దు మృతి చెందడంతో వ్యవసాయానికి సంబంధించి ఇబ్బంది వస్తుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోలేని రైతు వాపోయాడు.

# ఉపాధ్యాయుడు గౌస్ లాజమ్‌కు డాక్టరేట్




ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని కమ్మ వారిపల్లి ప్రాథమి కోన్నత పాఠశాల ఉపాధ్యాయులు (డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు/ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ శ్రీ సత్యసాయి జిల్లా) కట్టుబడి గౌస్ లాజమ్ కు అమెరికాన్ మెరిట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విద్య రంగం, సామాజిక కార్యకర్తగా విశేష కృషి చేసినందుకు విశాఖపట్నంలోని పబ్లిక్ లైబ్రరీ సమావేశంలో బుధవారండాక్టరే ట్ అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ హసినా డాక్టరేట్ పట్టా అందజేశారు. డాక్టరేట్ అందుకున్న గౌస్ లాజంను ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు.

# కుటుంబ సభ్యులతో మేఘాలయాల్లో సందర్శిస్తున్న మాజీ మంత్రి..




మడకశిర రూరల్ మేజర్ న్యూస్:కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి తన కుటుంబ సభ్యులతో మేఘాల యలను పర్యటించారు మేఘాలయ పర్యటన లో భాగంగా పురాతన ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆర్వా గుహను సందర్శించారు ఆర్వ గుహ లోపలికి వెళ్లి పురాతన కళా వైభవాలతో కూడిన 5.6 కిలోమీటర్ల పొడవు గల గుహకు సంబంధించిన చరిత్ర గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రకృతిలోని దాగి ఉన్న ఎన్నో అందాలను అద్భుతాలను తిలకించాం ఇది ఒక గొప్ప అనుభవమని కుటుంబ సభ్యులతో కలిసి ఆస్వాదించడం చాలా ఆనందంగా ఉందని తెలియపరచారు.

# ఆర్డీటీకి ఎస్ఆర్సీఏ నిధులు మంజూరు చేయాలి

పామిడి, మేజర్ న్యూస్ : నిరుపేదలకు విద్య, వైద్యంతో పాటు పలు సంక్షేమ పథకాల్లో చేదోడు వాదోడుగా ఉన్న ఆర్డీటీకి ఎస్ఆర్సీఏ నిధులు మంజూరు చేయాలని విశాల ఫెర్రర్ వికలాంగుల మండల సమాఖ్య డిమాండ్ చేసింది. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సేవ్ ఆర్జీటీ పోస్టర్లతో దివ్యాంగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాలో లక్షలాది కుటుంబాలను ఆర్డీటీ సంస్థ ఆదుకుందన్నారు. విద్య, వైద్య, గృహాలు పరంగా ఎనలేని సేవలందించింద న్నారు. అలాగే నిరుపేద క్రీడాకారులను ప్రోత్సహించిందన్నారు. అలాంటి సంస్థకు విదేశీ నిధులు రాకుండా అడ్డుతగలడం ఆవేదనకు గురి చేసిందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎస్ఆర్సీఏ నిధులు మంజూరయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సమాఖ్య అధ్యక్షులు కేశవాచారి, కార్యదర్శి సర్వేష్, సహాయ కార్యదర్శి నాగభూషణం, శివన్న, నరసింహులు, కేశవ, రహంతుల్లా, మల్లికార్జున, ఓబుళపతి, లక్ష్మయ్య, సునీల్, రాజేష్, ఫారీ, సుధాకర్, తిరుపాల్రెడ్డి, సాం బయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఆర్డీటి సేవలు నిలిచిపోతే...

# అనంత పేద ప్రజల మనుగడకే ప్రమాదం

## - ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫెర్రర్ విగ్రహానికి పాలాభిషేకం..

## - ఎఫ్ఆర్‌సిఏ రెన్యువల్ చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం..

**అనంతపురం రూరల్ మెజర్ న్యూస్ :** ఆర్డిటి సంస్థ సేవలు నిలిచిపోతే... ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పేద ప్రజల మనుగడకే ప్రమాదమని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఫెర్రర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్కులప్ప మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో అత్యధిక కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాలోని గ్రామీణ ప్రాంత దళిత, గిరిజనులు పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులను కల్లారా చూసిన విన్సెంట్ ఫెర్రర్ .. పేదల స్థితిగతులను మార్చాలని ఉద్దేశంతో 1969లో అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థను స్థాపించారన్నారు. అప్పటినుండి గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు పక్కా గృహాలు నిర్మించారని, పేద విద్యార్థుల కు చదువుల కోసం ఆర్డిటి పాఠశాలను నెలకొల్పి చదువులు చెప్పించారని, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పొదుపు సంఘాల ఏర్పాటు చేశారని, పేదలకు గ్రామీణ ప్రాంతాల్లోనే వైద్యం అందించేందుకు ఆర్డిటి ఆసుపత్రులు నిర్మించారని కొనియాడారు. క్రీడార రంగంలో రాణిస్తున్న గ్రామీణ పేద విద్యార్థులకు , చదువులో రాణిస్తున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించారని కొనియాడారు. ఆర్డిటి సంస్థలలో వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు.



అనంతపురం జిల్లాలో ఆర్ డి టి సంస్థ లేకపోతే.... పేదల జీవన ప్రమాణాలు ఏ విధంగా ఉండేవో...ఊహించుకోలేమని.... ఆర్ డి టి సంస్థ వచ్చిన తర్వాతనే పేదల తలరాతలు మారాయని తెలిపారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్ఆర్సిఏ రెన్యువల్ చేయాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వన్నూరు స్వామి, లక్ష్మీనారాయణ, ధనంజయ, శ్రీనివాసులు, రవి, ఎల్లప్ప, హనుమంతప్ప, ముత్యాలన్న, నారాయణ, రత్నమ్మ, అనిల్ కుమార్, అన్నపూర్ణమ్మ, అండ్లకూరప్ప, సురేష్ పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం త్వరితగతిన అందజేయాలి

## – జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులను వెంటనే వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పెనుగొండ,పుట్టపర్తి, కదిరి, ధర్మ వరం ఆర్డివోలు మరియు సంబంధిత తహసిల్దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి అదనంగా భూ సేకరణ నిర్వహించడం జరిగిందని,వాటికి సంబంధించిన రైతుల వివరాలు, సేకరించిన భూమి లబ్ధిదారులకు నష్టపరిహారం త్వరితగతిన అందించే విధిగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు.

ఈ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్హెచ్ 716 (జి) బి.కొత్తకోట నుండి గోరంట్ల, గోరంట్ల నుండి హిందూపూర్, ప్యాకేజ్ నెంబర్ 2,టు ఎన్ హెచ్ 544 బెంగళూరు ం కడప విజయవాడ, ఎన్ హెచ్ 342 ముదిగుబ్బ - పుట్టపర్తి, పుట్ట పర్తి నుండి కోడూరు, ఎన్ హెచ్ 42 బత్తలపల్లి - ముదిగుబ్బ, ఎన్ హెచ్ 42 కదిరి కి సంబంధించి ఇప్పటివరకు జరిగిన భూ సేకరణ వివరాలు, పెండింగ్ పనులపై జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు.



భూసేకరణ పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని, అలాగే నష్టపరిహారాన్ని అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు అందించాలని సూచించారు. భూసేకరణలో భాగంగా మంజూరైన నష్టపరిహారం అందించడంలో ఏమైనా కోర్టు కేసులు పెండింగ్ లో ఉన్నట్లయితే వాటన్నింటినీ కోర్టులో డిపాజిట్ చేయుటకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనంగా సేకరించినటు వంటి భూములకు డ్రాఫ్ట్ అవార్డులు సిద్ధం చేయాలని ఆదేశించారు. భూమిని సబ్ డివిజన్ చేసేటప్పుడు తహసిల్దార్లు జాగ్రత్తగా చేయాలని సూచించారు.

# డిఎచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలిలో డి ఎచ్ పి ఎస్ దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తొలుతగా డాక్టర్ బాబాసాహెబ్, అంబేద్కర్ విగ్రహాలకు గజపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా కొం కళ్ళు ఆది జాంబవ పీఠాధిపతి ఓంకార్ మునిస్వామి, ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ,హంపి యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ లింగన్న,డాక్టర్ వడ్డగిరే నాగరాజయ్య,టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫరూక్ ఖాన్,బహుజన సమాజ్ పార్టీ కర్ణాటక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు, బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ,శ్రీ సత్య సాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జాబిలిచాంద్బాషా, చామలూరు రాజగోపాల్,ఎస్సీ జన సంఘం నాయకుడు కుళ్లాయప్ప, సీనియర్ పాత్రికేయుడు బీహెచ్ రాయుడు, మాజీ ఎంపీపీ ఎల్ కె నరసింహప్ప,గుడిబండ జడ్పిటిసి భూతరాజ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రామాంజనేయులు, సిపిఐ నాయకురాలు ఆర్జీ పవిత్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి అర్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులో



ఉన్నంతకాలం ఈ దేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు క్షేమంగా ఉంటారని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పై కలదన్నారు. అనంతరం . స్పెయిన్ దేశంలో పుట్టి ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అనే సంస్థను స్థాపించి, లక్షలాదిమంది జీవితాల్లో వెలుగు నింపిన మహా మానవతావాది ఫాదర్ విన్సెంట్ పేర్రర్ అని వారు తెలిపారు. అనంతరం స్వచ్ఛంద సేవ కార్యకర్తలకు అంబేద్కర్ సేవ పురస్కారాన్ని వారు అందచేసారు. అనంతరం రక్తదాన కార్యక్రమం లో భాగంగా డి హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం ఆర్ హనుమంతు 92 వ సారి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దళితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో కార్మికుడికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మాణంలో ఉన్న భవంతి లో ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్ తగిలి కలకత్తా కు చెందిన సుర్జో అనే కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన కార్మికుడిని తోటి కార్మికులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైతన్నలకు చుక్కలు చూపిస్తున్న విద్యుత్ శాఖ ఏఈ




శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల రైతన్నలకు మండల విద్యుత్ శాఖ ఏఈ చుక్కలు చూపిస్తున్నారని పలువురు రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతన్నలు తమ బోరుబావుల కోసం నూతన విద్యుత్ లైన్లు,ట్రాన్స్ ఫార్మర్ల కోసం డీడీలు చెల్లించి నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు చాలా మంది రైతన్నలకు అందించిన దాఖలాలు లేవు.అడుగుదామని రైతన్నలు విద్యుత్ కార్యాలయం వద్దకు వస్తే ఆ అధికారి ఆఫీసుకు ఏప్పుడు వస్తారో ఏప్పుడు వెళతారో అసలు ఆఫీసుకు వస్తున్నారా లేదా అనే అనుమానాలను రైతన్నలు తెలియజేస్తున్నారు. కనీసం ఫోన్ చేసైనా మాట్లాడదామని తమ సమస్యను తెలియజేస్తామని విద్యుత్ శాఖ ఏఈకీ ఫోన్ చేసినా ఆయన కనీసం ఫోన్ తీసి మాట్లాడే స్థితిలో కూడా లేరనే విమర్శలను మండల రైతన్నలు బలంగా విన్పిస్తున్నారు.ఈవిషయంను కొందరు రైతన్నలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకపోయిన ఏటువంటి ఫలితం లేదని రైతన్నలు ఆరోపిస్తున్నారు. మరీ ముఖ్యంగా రైతన్నలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఓ ముఖ్య ప్రజాప్రతినిధి ఓ ముఖ్య సమావేశంలో మందలించిన ఆయన వైఖరి మార్చుకోలేదని పలువురు రైతన్నలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొందరు రైతన్నలను ఈరోజు ఆఫీసు వద్దకు రావాలని తెలియజేయగా వారు ఆఫీసు వద్దకు వచ్చినా మధ్యాహ్నం 3గంటల సమయం వరకు వేచి చూసిన విద్యుత్ శాఖ ఏఈ రాక పోవడంతో వారు వెను తిరిగి వెళ్ళిపోవడం జరిగింది.

## వర్షాలు ముందు పొడి విత్తన సాగుపై రైతులకు అవగాహన



గోరంట్ల, మేజర్ న్యూస్ : వర్షాకాలం ముందు పొడి విత్తనాలు దుక్కిలో చల్లడం ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయని రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి డి ఆర్ సి ఏడిఏ సనావుల్లా రైతులకు ఈ సాగుపై పలు సూచనలు తెలిపారు. మండలంలోని వనవోలు గ్రామంలో రైతు గుడిబండ శంకర పొలంలో ప్రీ మాన్సున్ డ్రై సోయింగ్ కార్యక్రమం అయన ఏడిఏ మాట్లాడుతూ దుక్కిలో అయిదు రకాల ప్రధాన పంటలతో పాటు 20 రకాల వివిధ పంటల గింజలను కలిపి చల్లాలన్నారు. తొలకరి వర్షం కురిసిన వెంటనే విత్తనాలు మొలకెత్తడంతో పాటు సూక్ష్మజీవులు సంఖ్య పెరగటం, నేల తేమ ఉండటం, నేల ఆరోగ్యంగా ఉండటం, రైతుకు ఆదాయంగా వుంటుందన్నారు. అలాగే భూసార ఆధారిత ఎరువుల వాడకం పథకం కింద మట్టి నమూనాల సేకరణ విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కె సిబ్బంది, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవం

### – ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని కోటకమ్మవారి పల్లి పంచాయతీ చొండూరు వాండ్లపల్లి లో కోటి రూపాయలతో నూతనంగా పునర్ నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయం మరియు విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. అలాగే ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పెనుకొండ నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి బీ రే వేణుగోపాల్ రాయల్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, సుబ్బారెడ్డి, బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్ కుమార్, వృషభ దేవుడు, అనుమోలు హరి, ప్రకాష్, నరేంద్ర రాయల్, బాలాజీ, ఆదితో పాటు టిడిపి సీనియర్ నాయకులు మరియు, జనసేన, బిజెపి, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు చట్టాలపై అవగాహన ఉండాలి

### – మైనర్ బాలికలకు బాల్య వివాహాలు మంచిది కాదు – ఎస్పీ రత్న




నల్లమాడ, మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బాల్య వివాహాలు చేయడం వలన వారికి కలిగే అనర్థాలపై వివరించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పి రత్న సూచించారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం నల్ల మాడలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ విజయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ వి. సునీత నల్లమాడ సర్పంచ్ భారతి చాంప్ల నాయక్, ఎంపీడీవో కార్యాలయం సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి, డీసీఎం నెంబర్ వీరనారాయణ, పలువురు అధికారులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ వి. రత్న మాట్లాడుతూ నల్లమాడ మండలం లో బాల్యవివాహాలు అధికంగా జరుగుతున్నాయని, వీటికి కారణాలు అనేకంగా ఉన్నాయన్నారు. పిల్లలతో తల్లిదండ్రు లు మమేకమై వారు చేసే పనులు పట్ల ఓ కంట చూస్తూ ఉండాలన్నారు.అంతేకాకుండా మొబైల్ ఫోన్ లో ఇవ్వకుండా జాగ్రత్త పడి వారికి భవిష్యత్తు పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ ద్వారా నేరాలను ఇట్టే కని పెట్టు కనిపెట్టవచ్చు అన్నారు. అంటరానితనం పట్ల వ్యవహరిస్తే కఠినంగా శిక్షలు ఉంటాయన్నారు. పిల్లలు చదువు పట్ల ధ్యాస కలిగించే విధంగా తల్లిదండ్రులు బాధ్యతగా చూడాలన్నారు. మంచి విషయాలను తెలియ జేసి వారి ఉన్నత కు బాటలు వేసే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఎక్కడ ఏ ఆపద జరిగినా పోలీసులకు సమాచారం అందిస్తే క్షణాల్లో మీ ముందు ఉంటారని తెలిపారు. శక్తి యాప్ ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో నల్ల మాడ గ్రామ ప్రజలు పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# పుస్తకాలు మానవ జీవితంలో భాగం కావాలి

### – జేవివి రాష్ట్ర అధ్యక్షులు డా. ఎం.గేయానంద్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మానవుని నిత్య జీవితంలో పుస్తకాలు ఒక భాగము కావాలని అప్పుడే మనము వైజ్ఞానిక సమాజాన్ని నిర్మించుకోగలమని మాజీ ఎమ్మెల్సీ జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్ తెలియజేశారు.జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జెవివి పుస్తక వారోత్సవాల చివరి రోజు బుధవారం టవర్ క్లాక్ దగ్గర ఏర్పాటుచేసిన ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈరోజు ప్రముఖ సాహిత్య వెత్త మనం శ్రీశ్రీ గా పిలుచుకునే శ్రీరంగం శ్రీనివాసరావు జయంతి.ఒకప్పుడు కవిత్వం,సాహిత్యం అంటే వ్యక్తిగతమైనదిగా భావించేవారు. అలాంటి సాహిత్యంతో సమాజాన్ని మేల్కొల్పిన మహానుభావుడు ఆయన. కావున సాహిత్య పఠనం లో శ్రీ శ్రీ ని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.నాటి తరం గొప్ప గొప్ప నాయకులందరికీ కూడా శ్రీరంగం శ్రీనివాసరావు స్ఫూర్తి అని,ఆయన రచనలే గొప్ప నాయకులను తయారు చేశాయి అని అన్నారు.ప్రతి కుటుంబంలో కూడా పుస్తకాల కోసం ఒక ప్రత్యేక ర్యాకులు ఏర్పాటు చేసుకోవడం వల్ల మన ఇంటిల్లిపాదికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మన మిత్రులకు,ఇతరులకు పుస్తకాలను కానుకలుగా ఇవ్వాలని అలాంటి మార్పు కోసం మనమంతా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. దిగిరాను దిగిరాను దివి నుంచి భువికి అంటూ ఆకాశమార్గంలో విహరించే తెలుగు సాహిత్యాన్ని నేలపై విహరింప చేసిన మహాకవి శ్రీశ్రీ అని ఆయన జయంతి రోజు పుస్తక ప్రదర్శన ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని ఎస్కే యూనివర్సిటీ తెలుగు అధ్యాపకులు నానీల నాగేంద్ర తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాము,జిల్లా కోశాధికారి మహమ్మద్ జిలాన్,జిల్లా నాయకులు గాంగే నాయక్,విరుపాక్షి, రోగప్ప నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం.రామిరెడ్డి కె.వీరరాజు నాయకులు తిరుపాలు, రామకృష్ణ, ముత్యాలు, ప్రసాద్, ప్రసాద్ రెడ్డి,బాబ్జాన్,ఎర్రి స్వామి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రతకు ప్రజలు భాగస్వామ్యం కావాలి

### – మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణ పరిశుభ్రతకు ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామున నాలుగున్నర గంటలకే పట్టణములోని శానిటేషన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెండవ డివిజన్లోని మాస్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది అధికారులు పాలన పాటిస్తున్నారా లేదా అన్న విషయాన్ని వారు ఆరా తీశారు. అనంతరం మాస్టర్లో సమావేశాన్ని నిర్వహిస్తూ పట్టణములో ఎక్కడ కూడా అపరిశుభ్రత ఉండరాదని, పరిశుభ్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని, అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ముఖ్యంగా సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పట్టణ పరిశుభ్రతలో అప్రమత్తంగా ఉంటూ, సహకరించాలని తెలిపారు. పట్టణంలోని కొత్తపేట, మెయిన్ బజార్, తేరు బజార్ లలో పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్న తీరును వారు పరిశీలిస్తూ, కాలువల శుభ్రంగా ఉన్నాయా లేదా అన్న వాటిని పరిశీలించారు. తదుపరి అన్నా క్యాంటీన్ ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్న క్యాంటీన్లో భోజనము టిఫిన్ నాణ్యత గూర్చి అక్కడ వచ్చిన వారితో వారు ఆరాధించారు. అనంతరం అన్నా క్యాంటీన్ సిబ్బందితో నాణ్యత కలిగిన ఆహారాన్ని ప్రజలకు అందించాలని, ఎక్కడా ఎటువంటి ఫిర్యాదులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు శామ్సన్, కేశవ, మేస్త్రీలు, శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపుతాయి – విశ్వదీప సేవా సంఘం



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : నేత్రదానముతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపుతాయని విశ్వదేపా సేవా సంఘం సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని చంద్రబాబు నగర్ లో కీర్తిశేషులు పామిశెట్టి గోపాల్ (61 సంవత్స రాలు) మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వ దీప సేవా సంఘం వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించడంతో, కుటుంబ సభ్యుల అంగీకారమేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ కుళ్ళయప్ప, కంటి వెల్ సెంటర్ టెక్నీషియన్ రాఘవేంద్ర నేత్రాలను సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్ల మొరం చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు టి. చంద్రశేఖర్ రెడ్డి, మాధవ, రఘు, కేశవరెడ్డి, వెంకటేష్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పట్టపగలు సెల్ ఫోన్ చోరీ

**– పట్టించుకోని అధికార యంత్రాంగం – చోద్యం చూస్తున్న పోలీసులు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో బుధవారం మధ్యాహ్నం పట్టా పగలు కళ్యాణదుర్గం మండలానికి చెందిన గోవిందు అనే వృద్ధుడి వద్ద ఉన్న సెల్ ఫోన్ ను గుర్తుతెలియని దుండగులు యదేచ్ఛగా ఎత్తుకెళ్లారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం చోరీలు జరుగుతున్న కనీసం అధికార యంత్రాంగం వాటిపై చర్యలు తీసుకోవడం లేదు. సెల్ఫోన్ నగదు బంగారు ఆభరణాలు ద్విచక్ర వాహనాల చోరీ ఇక్కడ సర్వసాధారణంగా మారింది. సెక్యూరిటీ పేరుతో ప్రతి నెల 25 లక్షల వరకు ప్రభుత్వ ఆదాయాన్ని సంబంధిత కాంట్రాక్టర్కు కట్టబెడుతున్న అధికారులు కనీసం ఆసుపత్రిలో జరుగుతున్న చోరీలపై ఆరా తీయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రిలో నిత్యం పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు చుట్టపు చూపుగా వ్యవహరిస్తూ ఆసుపత్రి వ్యవహారాలను పూర్తిగా గాలికి వదిలేశారు.

## సెక్యూరిటీ సిబ్బంది ద్విచక్ర వాహనం చోరీ

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నావో సెక్యూరిటీ సిబ్బందికి సంబంధించిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రధాన కేంద్రం వద్ద ఉన్న సెక్యూరిటీ ప్రధాన కార్యాలయం వద్ద నిలిపిన సెక్యూరిటీ క చెందిన ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లారంటే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సెక్యూరిటీ వైఫల్యం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు చోరీలు అధికమయ్యాయి.

# సింహాచలం ఘటన అత్యంత దురదృష్టకరం

**– మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దిగ్భ్రాంతి**



రొళ్ల మేజర్ న్యూస్:ప్రఖ్యాతిగాంచిన సింహాచలం ఆలయంలో దిగ్భ్రాంతికర ఘటన చోటు చేసుకుంది అక్కడి వరహాలక్ష్మి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గోడ కూలి 8.మంది భక్తులు దుర్మరణం పాలవడం పలువురు భక్తులకు తీవ్ర గాయాలవడం అత్యంత దురదృష్టకరమని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఉండగా ఉంటుందని క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందేలా చూస్తామని ఆయన తెలిపారు.

# సజావుగా పాలీసెట్ ప్రవేశ పరీక్షలు

**– పాలీసెట్ కోఆర్డినేటర్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల, కే హెచ్.డిగ్రీ కళాశాల, మోడల్ స్కూల్, మున్సిపల్ బాలికల పాఠశాల, శ్రీనివాస డిగ్రీ కళాశాల కేంద్రాలలో పాలిసెట్ ప్రవేశ పరీక్షలు సజావుగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ అండ్ కోఆర్డినేటర్ సురేష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఐదు పరీక్షా కేంద్రాలలో 1930 మంది దరఖాస్తు చేసుకోగా 1705 మంది పరీక్షలకు హాజరు కావడం జరిగిందని తెలిపారు. మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలలో 89 శాతము హాజరు కావడం జరిగిందని తెలిపారు.ఇందులో బాలురు 90 శాతము, బాలికలు 87 శాతము హాజరుకావడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించినందుకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు, చీఫ్ సూపర్డెంట్ లకు, సిబ్బందికి వారు కృతజ్ఞతలను తెలియజేశారు.

# మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌ను ఘనంగా సన్మానించిన తెదేపా నేతలు



రాప్తాదు మేజర్ న్యూస్ : రాప్తాదు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా నియమితులైన గంగలకుంట కిష్ట ను మండల తెదేపా నాయకులు ఘనంగా బుధవారం సన్మానించ అభినందనలు తెలియజేశారు . ముందుగా కిష్ట స్వగృహంలో తెదేపా సీనియర్ నాయకులు గంగలకుంట రమణ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు . రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆయనకు సూచించారు . ఈ కార్యక్రమంలో తెరప నాయకులు చితకొండ బీరన్న , మురళి , బాబయ్య కేశవ ,గంగాధర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఆర్డీటీకి విదేశీ విరాళాల సేకరణకు అనుమతి ఇప్పించండి

**– ముఖ్యమంత్రికి విన్నవించిన జిల్లా ఎమ్మెల్యేలు**



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రాయలసీమతో పాటు అత్యంత వెనుకపడ్డ ప్రాంతాల అభివృద్ధికి సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు విదేశీ విరాళాలు కొనసాగేలా కేంద్రం నుండి అనుమతి ఇప్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు కోరారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, పరిటాల సునీత, బండారు శ్రావణి, దగ్గుపాటి ప్రసాద్ లు బుధవారం విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయన కలసి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు కర్నూల్, ప్రకాశం జిల్లాల పరిధిలో వేలాది కుటుంబాలకు ఆర్డీటీ ద్వారా విద్య, వైద్య సేవలతో పాటు మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. వెనుకపడ్డ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్డీటీ సంస్థకు విదేశీ విరాళాల నియంత్రణ చట్టం కింద మంజూరుచేసిన అనుమతి పత్రాన్ని పునరుద్ధరించాలని కోరారు. రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కాకపోవడంతో సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల సమస్య తీవ్రతరమైందని తెలియచేసారు. విదేశీల నుండి విరాళాలు రాకపోగా... అందుబాటులో ఉన్న నిధులు కూడా వినియోగించుకోటానికి వీలులేక పోవడంతో సంస్థ పనులన్నీ ఎక్కడికక్కడ స్తంభించిపోనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే లైసెన్సు పునరుద్ధరింపచేసి విదేశీ విరాళాలు కొనసాగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కరువు పీడిత ప్రాంతాల్లో ఆరు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న సంస్థ కార్యక్రమాలు ఒక్కసారిగా ఆగిపోతే దాదాపు మూడు వేల మంది సిబ్బంది బజారున పడతారని తెలిపారు. బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్లు ఆస్పత్రుల ద్వారా రోజువారీ 2వేల మంది రోగులకు వైద్య సేవలకు విఘాతం కలుగుతుందని తెలిపారు. అలాగే 5600 మంది పేద విద్యార్థులకు చదువులుకు ఆర్థిక చేయూత నిలిచిపోతుంది, 50 పాఠశాల మూతపడతాయని, 628 మంది వికలాంగ విద్యార్థుల బంగారు భవిషత్ దెబ్బతింటుందని వివరిం చారు. వీటితో పాటు సంస్థ ఆధ్వర్యంలో నిర్విహిస్తున్న అనేక కార్యక్ర మాలు నిలిచిపోనున్నాయని తెలిపారు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్డీటీ లైసెన్సు పునరుద్ధరింప చేయాలని వారు కోరారు.

**సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి...**

జిల్లా ఎమ్మెల్యేల వినతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఆర్డీటీ లైసెన్స్ పునరుద్ధరణకు తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్రానికి లేఖ రాయడంతో పాటు కేంద్ర పెద్దలతో మాట్లాడతానని చెప్పారు. మంత్రి రామ్మోహన్ నాయుడు ద్వారా కేంద్రానికి తన లేఖ అందచేయాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు.

# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన..



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక మునిసిపల్ పరిధిలోని ఎస్. సడ్లపల్లి గ్రామంలో వెలసిన పురాతన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ విశ్వావసు సంవత్సరం వైశాఖ మాసం ఉత్తరాయణం, వసంత ఋతువు, రోహిణి నక్షత్రం, అక్షయ తృతీయ ను పురస్కరించుకొని బుధవారం ధ్వజస్తంభన ప్రతిష్టాపన ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అంజన్న ఆలయ జీనోధారణ కార్యక్రమం లో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభానికి వేద పండితులు, పురోహితుల మంత్రోచ్చారణ లతో మంగళ వాయిద్యాల నడుమ వందలాది మంది భక్తులు, ప్రజల సమక్షంలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు.పురాతన ఆలయాన్ని పరిరక్షించుకోవాలని జీర్ణోదరణ చేస్తున్నామని దాతలు విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు కోరుతున్నారు.నూతనంగా దేవాలయ పునః ప్రతిష్ట చేస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి ఎంతో చారిత్రక చరిత్ర గలదని, గత 500 సంవత్సరాల క్రితం వ్యాసరాయల మహర్షి చేతుల మీదుగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ విగ్రహం ప్రతిష్టించినట్లు పూర్వికులు పేర్కొంటున్నారు. కోరిన కోరికలు తీర్చే దైవంగా భావించే ఈ ప్రాంత ప్రజలకు అపారమైన నమ్మకం, అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి శనివారం ఆయా పండుగల పర్వదినాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఎంతో చారిత్రక చరిత్ర గల ఆలయం పున ప్రతిష్ట గావించి( జీర్ణోద్ధారణ) స్వామి యొక్క మహిమ నలుమూలాల చాటాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు.. ఈ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, లింగారెడ్డి, కృష్ణారెడ్డి, రాజశేఖరరెడ్డి, గోవిందరెడ్డి, వెంకటేష్ రెడ్డి, నారాయణప్ప, బసప్ప,శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్,క్రాంతి, లక్ష్మన్న, తిమ్మారెడ్డి, శబరీష్, శ్రీనాథ్, వీసీసీ చలపతి, రామప్పతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు, దాతలు పాల్గొన్నారు.

# మంత్రి సహకారంతో ధర్మవరం యువతకు జాబ్ మేళా..




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సత్య సాయి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా ధర్మవరంలోని స్థానిక సాయి రామ్ ఐటిఐ కళాశాల ఆవరణంలో జాబ్ మేళా నిర్వహించబడింది. ఈ జాబ్ మేళాకి 11 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళా కు సుమారు 110 మంది యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 67 మంది వివిధ కంపనీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ యొక్క జాబ్ మేళ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ 2024 సంవత్సరం ఏప్రిల్ 4న ఎన్నికల ప్రచారానికి ధర్మవరంలో అడుగుపెట్టిన సత్య కుమార్ యాదవ్, గ్రామాల వారీగా ఇంటి ఇంటికి తిరుగుతూ యువతతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు అని తెలిపారు. ఇందులో కొన్ని కంపెనీలు యువతకు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల దాకా వార్షిక జీతాలు అందించే అవకాశం కూడా కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి ప్లేస్ మెంట్ అధికారి తేజ్ కుమార్, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, సీడాప్ సిబ్బంది ఎంప్లాయిమెంట్ అధికారి, ఐటిఐ కన్వీనర్/ప్రిన్సిపల్ రాయప రెడ్డి, బిజెపిపట్టణ అధ్యక్షులు జింక చంద్ర శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అప్రెంటిషిప్ అడ్వైజర్స్ ఓబులేసు, ఐటిఐ కళాశాల కరస్పాండెంట్ హరినాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.